ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
మంచిర్యాల
16
ఆదివారం 7 జనవరి 2018



క్రీడల అభివృద్ధికి అధిక ప్రాధాన్యం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ పురాణం సతీష్‌కుమార్

- ఎమ్మెల్సీ సతీష్‌కుమార్
- అట్టహాసంగా ప్రారంభమైన సెపక్ తక్రా పోటీలు...

7

పుడమితల్లికి రంగవల్లుల శోభ

- ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు
- పాల్గొన్న 188 మంది మహిళలు
- మందమర్రిలోని కార్మెల్ హైస్కూల్‌కు భారీగా తరలివచ్చిన వీక్షకులు

'ఆంధ్రజ్యోతి-ఏబీఎన్' ఆధ్వర్యంలో నిర్వహించిన ముత్యాల ముగ్గుల పోటీలకు విశేష స్పందన లభించింది. స్పాన్సర్లుగా టాటా జెమిని టీ.. టేస్ట్ పార్ట్‌నర్‌గా గోల్డ్ డ్రాప్, ఫ్యాషన్ పార్ట్‌నర్‌గా డిగ్‌సెల్, హెల్త్ పార్ట్‌నర్‌గా అమృతబిందు వ్యవహరించాయి. ముగ్గుల పోటీలకు మందమర్రి పట్టణంలోని కార్మెల్ పాఠశాల, కళాశాల వేదికగా నిలిచింది. ఈ పోటీల్లో 188 మంది మహిళలు పాల్గొని ఆకట్టుకునే రంగవల్లులు వేశారు. ఈపోటీల్లో గాదె లలిత మొదటి బహుమతి గెలుచుకుంది. సౌమ్యతులసి, హేమలతలు ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించారు. ఈ పోటీలకు ముఖ్య అతిథిగా జిల్లా ఇంటర్ బోర్డు విద్యాధికారి బీ నారాణి హాజరుకాగా, న్యాయనిర్ణేతలుగా కోంపల్లి లత, యశోద లక్ష్మి, పద్మావతి వ్యవహరించారు.

◆ మందమర్రి

3 దృశ్యాలు మధ్యపేజీల్లో



మందమర్రి పట్టణంలోని కార్మెల్ పాఠశాల మైదానంలో ముగ్గులు వేస్తున్న మహిళలు

ప్రథమ బహుమతి సాధించిన ముగ్గుతో విజేత లలిత

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు పకడ్బందీ ప్రణాళిక

- కమిషనరేట్ పరిధిలో ఆపరేషన్ స్మైల్-4
- రామగుండం అడిషనల్ డీసీపీ (లా అండ్ ఆర్డర్) రవికుమార్

6

'ఆధునికత' వైపు అన్నదాత

- వ్యవసాయంలో పెరిగిన యాంత్రీకీకరణ
- నాగేటి సాళ్లలో ట్రాక్టర్ల పరుగు
- హార్వెస్టర్లతోనే కోతలు
- సంప్రదాయ సాగు క్రమంగా కనుమరుగు

'ఏటికేతం పోసి.. వెయ్యి పుట్లు పండించి..' అంటూ సాగిన పాటలోని 'ఏతం' గత కాలపు స్మృతిగానే మిగిలిపోయింది. విద్యుత్ మోటార్ రాకతో ఏతమే కాదు, మోటా, గూడా కూడా కనుమరుగయ్యాయి. ట్రాక్టర్ కింద పడి కర్ర నాగలి విరిగిపోయింది. ఎడ్ల బండి దొడ్డి మూలన చెదపడుతున్నది. ఒకప్పుడు ఎడ్లు లేని ఎవుసాన్ని ఊహించే పరిస్థితి లేదు. కానీ ఇప్పుడు రైతులకు ఎడ్లే ఉండడం లేదు. మారుతున్న కాలంతో పాటు అన్నదాత 'ఆధునికత' వైపు పరుగుపెడుతున్నాడు.. ట్రాక్టర్లతో దున్నిస్తూ, హార్వెస్టర్లతో కోయిస్తూ ముందుకుసాగుతున్నాడు. నానాటికీ తీవ్రమవుతున్న కూలీల కొరతను అధిగమించేందుకు యంత్రాలను ఆశ్రయించక తప్పడం లేదని చెబుతున్నాడు.. నానాటికీ పెరుగుతున్న యాంత్రికీకరణ పుణ్యమా అని అన్నదాతకు శ్రమ తగ్గడంతో పాటు సాగు సులభమవుతున్నది. ఫలితంగా పల్లెల్లో సంప్రదాయ సాగు క్రమంగా కనుమరుగువుతున్నది.

◆ నెన్నెల

2



ట్రాక్టర్ సాయంతో మామిడి చెట్లకు మందు స్ప్రే

ఆంధ్రజ్యోతి 2
ఆదివారం ప్రత్యేకం
• ఆదివారం 7 జనవరి 2018
www.andhrajyothy.com

వ్యవసాయంలో సాగునీటి కోసం వాడే మోటలు, ఏతాలు కనుమరుగయ్యాయి. కట్టె అరకలు, గుంటుకలు, జంబులు మూలకు చేరాయి. కచ్చురం అటకెక్కింది. కాడెడ్లకు బదులు ట్రాక్టర్లు దుక్కులు దున్నుతున్నాయి. కూలీలు వరి కోతలు కోసి ఎడ్లతో బంతులు కట్టే కాలంపోయింది. గాలికి వాటంగా తుర్పార పట్టడం కానరావడం లేదు. జొన్న కంకులను దుడ్లతో జోపడం చూస్తామన్నా కనిపించడం లేదు. నాటికి నేటికి సాగులో చాలా మార్పు వచ్చింది. యంత్రాల వాడకం బాగా పెరిగింది. సేద్యంలో గతంలో ఉన్నంత శ్రమ ఇప్పుడు కనిపించడం లేదు. ఆధునిక యంత్రాలు సాగును మరింత సులభతరం చేస్తున్నాయి. చిన్న సన్నకారు రైతులు వ్యవసాయాన్ని సులభంగా చేసుకునే సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చింది.

- నెన్నెల, జనవరి 5

- వ్యవసాయంలో పెరిగిన యాంత్రికీకరణ
- నాగేటి సాళ్లలో ట్రాక్టర్ల పరుగు
- హార్వెస్టర్లతోనే కోతలు
- ఏటా కొత్త యంత్రాలు, పరికరాలు
- సంప్రదాయ సాగు క్రమంగా కనుమరుగు
- ఎడ్లనూ అమ్ముకుంటున్న అన్నదాతలు

'ఆధునికత' వైపు.. అన్నదాత


వీడర్‌తో కలుపు తీస్తున్న రైతు


పవర్ స్ప్రేయర్‌తో పొలంలో పురుగు మందుల పిచికారి


విత్తనగొర్రు



పంట పొలంలో డ్రిప్ సిస్టం

ఎడ్లు లేని ఎవుసం...

రైతులు పశువుల అవసరం లేకుండానే వ్యవసాయం చేస్తున్నారు. కూలీల అవసరాన్ని బాగా తగ్గించుకుంటున్నారు. ఉపాధిహామీ పథకం ప్రారంభం అయ్యాక వ్యవసాయ కూలీల కొరత తీవ్రంగా ఏర్పడుతోంది. ఒక్కో కూలీకి రూ. 300లు చెల్లించినా సకాలంలో పనులకు రావడం లేదు. దీంతో అదనులో జరగాల్సిన పనులు వెనుకబడి దిగుబడిపై ప్రభావం పడుతున్నది. అరక కూలి రూ.800లు పలుకుతున్నది. ప్రస్తుత పరిస్థితుల్లో పశువుల పెంపకం భారంగా మారడంతో 80 శాతం రైతులు పశువులను అమ్మేశారు. నెన్నెల మండల కేంద్రంలో గతంలో 800ల జతల ఎడ్లు ఉండేవి. ప్రస్తుతం 100 జతల ఎడ్లు కూడా కానరావడం లేదు. అన్ని గ్రామాల్లో దాదాపు ఇదే పరిస్థితి ఉంది.

సాగు యంత్రాలమయం

రైతులు ఆధునిక వ్యవసాయం చేస్తూ కష్టాలను అధిగమిస్తున్నారు. మారిన పరిస్థితులకు అనుగునంగా యంత్ర పరికరాలను ఉపయోగించడం తప్పనిసరి అని రైతులు గుర్తించారు. అందుకు అనువుగా ఉండే యంత్ర పరికరాల అన్వేషణలో పడ్డారు. అవసరమైన వాటిని తెచ్చుకుంటున్నారు. పొలాలు, చేలను అరకల స్థానే ట్రాక్టర్లతో దుక్కులు దున్నుకుంటున్నారు. బురద పొలాల్లో జంబులు చేసే పని వీల్స్ ట్రాక్టర్లు చేస్తున్నాయి. కూరగాయల సాళ్లలో రొప్పడానికి, మామడి చెట్ల కింద దున్నడం కోసం మినీ ట్రాక్టర్లు వచ్చాయి. వరి నాట్లు యంత్రాలే వేస్తున్నాయి. గుంటుకల స్థానంలో రోటోవేటర్లు వచ్చాయి. కలుపు మొక్కలను వీడర్లు తీసిపారేస్తున్నాయి. కంబైన్డ్ హార్వెస్టర్లు పంట కోతకోసి నూర్పిడి చేసి తక్కువ సమయంలో వడ్ల రాసులు పోస్తున్నాయి. మక్కలు, కందులు, పెసర్లు, పొద్దుతిరుగుడు, శనగలను త్రెషర్‌లతో మరపట్టించుకుంటున్నారు. తక్కువ సమయంలో కష్టం లేకుండా ఎక్కువ విస్తీర్ణంలో పురుగు మందులు పిచికారి చేసేందుకు ట్రాక్టర్ మౌంటెడ్ స్ప్రేయర్లు, పవర్ స్ప్రేయర్లు అందుబాటులోకి వచ్చాయి. సూక్ష్మ, తుంపర సేద్యంతో నీటి వృథాను అరికట్టడంతో పాటు ప్రతి నీటి బొట్టు సద్వినియోగం అవుతోంది. భూమిలోని నీరు త్వరగా ఆవిరి కాకుండా, కలుపు లేకుండా ఉండేందుకు ప్లాస్టిక్ కవర్లతో మల్చింగ్ చేసే పద్ధతి అన్నదాతకు ఉపయుక్తంగా మారింది. అన్ని కాలాల్లో ఒకే విధమైన వాతావరణ పరిస్థితులు కల్పించేందుకు పాలిహౌజ్‌లు నిర్మించుకుంటున్నారు. పాలిహౌజ్‌లతో కొద్దిపాటి స్థలంలో నాణ్యమైన పంటలు పండిస్తూ ఎక్కువ లాభాలు పొందుతున్నారు.


వరి పొలం కోస్తున్న కంబైన్డ్ హార్వెస్టర్

కిరాయికి లభ్యం..

పల్లెల్లో సాగుకు ఉపయోగించే అన్ని యంత్రాలు కిరాయికి లభ్యం అవుతున్నాయి. ధరలు లక్షల్లో ఉండటంతో చిన్న, సన్నకారు రైతులు ఆధునిక యంత్ర పరికరాలను కొనుగోలు చేయడం సాధ్యం కావడం లేదు. అంతేకాకుండా ఒక్కో యంత్రం సాగు కాలంలో తప్ప మిగతా సమయంలో వృథాగా ఉంచాల్సి వస్తుంది. కంబైన్డ్ హార్వేస్టర్, రోటావేటర్, థ్రెషర్, కల్టివేటర్, ఫ్లౌ, వీల్స్, ట్రాక్టర్ మౌంటెడ్ స్ప్రేయర్, విత్తనగొర్రు ఇలా ప్రతి ఒక్కటి కిరాయికి లభిస్తున్నాయి. కూలీలతో ఎకరం వరి పొలం కోసి బంతి కడితే రూ.8 వేల వరకు ఖర్చు అవుతున్నది. కోతలు ప్రారంభించిన నాటి నుంచి ధాన్యం ఇంటికి చేరేందుకు కనీసం నాలుగు రోజులైన పడుతుంది.

అదే కంబైన్డ్ హార్వేస్టర్ ఉపయోగిస్తే ఒక గంటలో ఎకరం పొలాన్ని కోసి వడ్లను సిద్ధం చేస్తుంది. రూ.1,600ల నుంచి 1,800లు మాత్రమే తీసుకుంటున్నారు. ఇలా యంత్రాలతో ఖర్చు తక్కువ కావడంతో పాటు సమయం ఆదా అవుతుందని రైతులంటున్నారు. రూ.2 వేలు చెల్లిస్తే ఎకరం పొలాన్ని పొడి దుక్కి దున్ని నారు పెట్టేందుకు సిద్ధం చేసి ఇస్తున్నారు. ఎకరానికి రూ.2500ల చొప్పున తీసుకుని పత్తి చేలను ఫ్లౌతో లోతు దుక్కి దున్ని కల్టివేటర్‌తో ఇరువాలు వేసిస్తున్నారు. కంది, పెసర, పొద్దు తిరుగుడు, శనగలను థ్రెషర్‌లో మర పట్టేందుకు ఎకరానికి రూ. 2400లు తీసుకుంటున్నారు. మామిడి తోటల్లో ట్రాక్టర్ సాయంతో 500 లీటర్ల పురుగు మందు పిచికారి కోసం రూ.600లు చార్జి చేస్తున్నారు.

సర్కారు సాయం

రైతుల ముంగిట్లోకి ఆధునిక యంత్ర పరికరాలను తీసుకురావడానికి సర్కారు భారీగా సబ్సిడీలు ఇస్తున్నది. గతంలో ఉన్న కఠిన నియమ నిబంధనలను సైతం సడలించింది. వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని సులభతరం చేసింది. 30 నుంచి 60 శాతం సబ్సిడీ ఇస్తోంది. ఎస్సీ, ఎస్టీ రైతులకైతే 95 శాతం రాయితీ ఇస్తున్నారు. మీసేవలో దరఖాస్తు చేసుకోవడం, యంత్రాలు కొన్న తరువాత సబ్సిడీ ఇవ్వడం లాంటి నిబంధనలను మార్చారు. దీంతో రైతులకు ప్రయోజనం చేకూరుతున్నది. కంబైన్డ్ హార్వెస్టర్, ట్రాక్టర్, రోటోవేటర్ లాంటి భారీ యంత్రాలను సైతం ప్రభుత్వం సబ్సిడీపై అందజేస్తోంది. ఐదుగురు రైతులు సంఘంగా ఏర్పడితే వారికి హార్వెస్టర్ కొనుగోలు కోసం ప్రభుత్వం రూ.5 లక్షల సబ్సిడీ ప్రకటించింది. గతంలో 25 హెచ్‌పీ కన్నా తక్కువ సామర్థ్యం ట్రాక్టర్లకు మాత్రమే రాయితీ వచ్చేది. ఇప్పుడు 40 హార్స్‌పవర్ కంటే ఎక్కువ గల ట్రాక్టర్లను కూడా సబ్సిడీపై తీసుకోవచ్చు. యంత్రాల కొనుగోలు చేసుకోవడానికి ముందుగానే సబ్సిడీ అందజేస్తున్నారు. గ్రామాల్లో ప్రత్యేక కార్యక్రమాల నిర్వహించి వ్యవసాయ యాంత్రీకరణ పథకం గూర్చి రైతులకు అవగాహన కల్పిస్తున్నారు.


మూలనపడ్డ కచ్చురం గీరెలు

యంత్రాలను నమ్ముకునే రోజులు వచ్చాయి


- ముద్రకోల సదయ్య, రైతు, నెన్నెల



వ్యవసాయంలో నానాటికీ కూలీల కొరత ఎక్కువవుతున్న ప్రస్తుత తరుణంలో యంత్రాలు పరిష్కారం చూపుతున్నాయి. సొంతంగా యంత్రాలు లేకపోయినప్పటికీ కిరాయికి అన్నీ అందుబాటులో ఉన్నాయి. పది మంది అవసరం ఉన్న చోట ఇద్దరితో పని ముగుస్తున్నది. దీంతో ఖర్చు తగ్గింది. అంతకు మించి కూలీల కోసం వెదికే బాధలు తప్పాయి. కూలీలకు బదులు యంత్రాలను నమ్ముకునే రోజులు వచ్చాయి.

ఎవుసం తీరే మారింది...

- కాల్వ బీరయ్య, నందులపల్లి, నెన్నెల మండలం



ఎవుసం తీరే పూర్తిగా మారిపోయింది. సాగులో నాటి కష్టం నేడు లేదు. పనులన్నీ మిషిన్లే చేస్తున్నాయి. కూలీలు దొరకుతలేరు. పల్లెల్లో ఇంటికో ఎడ్ల జత ఉండేది. పెద్ద రైతులకు మూడేసి అరకలు ఉండేవి. ఎడ్ల స్థానంలో ట్రాక్టర్లు వచ్చి చేరాయి. ఇప్పుడు పశు సంపద పూర్తిగా తగ్గింది. ఇంటి ముందట అలుకు చల్లుకునేందుకు కూడా ఆవు పేడ దొరుకుత లేదు.


దమ్ము కొడుతున్న వీల్స్ ట్రాక్టర్


రోటోవేటర్‌తో మామిడి తోటలో భూమి చదును


కందులు పడుతున్న త్రెషర్

ఆద్యంతం ఉత్సాహభరితం..

మందమర్రి, జనవరి6: 'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి' ఆధ్వర్యంలో టాటా జెమిని టీ, గోల్డ్‌డ్రాప్, డిగ్‌సెల్, అమృత బిందు వారి సౌజన్యంతో శనివారం నిర్వహించిన జిల్లాస్థాయి ముత్యాల ముగ్గుల పోటీల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని పలువురు మహిళలు పేర్కొన్నారు. ఈ పోటీల్లో చిన్నారులు కూడా పాల్గొని ముగ్గులు వేశారు. ఈసందర్భంగా ఆంధ్రజ్యోతితో విజేతలు, పలువురు మహిళలు తమ అభిప్రాయాలను పంచుకున్నారు.



ముగ్గులు వేస్తున్న యువతులు

మొదటి బహుమతి రావడం ఆనందంగా ఉంది..



ముగ్గుల పోటీల్లో మొదటి బహుమతి రావడం ఆనందంగా ఉంది. గతంలో కూడా చాలా సార్లు ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించాను. రాష్ట్రస్థాయి ముగ్గుల పోటీలకు ఎంపికైతే బహుమతి సాధిస్తా, గతంలో కూడా రాష్ట్రస్థాయి ముగ్గుల పోటీల్లో రెండవ బహుమతి సాధించాను. ఇప్పటి వరకు ఆంధ్రజ్యోతిలో మూడు సార్లు ప్రథమ బహుమతి, రెండు సార్లు ద్వితీయ బహుమతి సాధించాను. ఈ పోటీలు నిర్వహిస్తున్న ఆంధ్రజ్యోతికి ధన్యవాదాలు...

- గాదెలత, మొదటి బహుమతి విజేత

ఈ పోటీల నిర్వాహణ బాగుంది..



టాటా జెమిని, గోల్డ్‌డ్రాప్, డిగ్‌సెల్, అమృత బిందు, ఏబీఎన్ - ఆంధ్రజ్యోతి వారు నిర్వహిస్తున్న ముగ్గుల పోటీలు బాగున్నాయి. ఈ పోటీల నిర్వాహణ ఒక క్రమశిక్షణతో నిర్వహించడం బాగుంది. ఇప్పటి వరకు చాలా సార్లు ముగ్గుల పోటీల్లో పాల్గొన్నాను. ఇప్పటి వరకు 5 ప్రోత్సాహక బహుమతులు సాధించాను. ఈ సంవత్సరం ద్వితీయ బహుమతి సాధించడం ఆనందంగా ఉంది. ఆంధ్రజ్యోతి కృతజ్ఞతలు.

- సౌమ్య తులసి, ద్వితీయ బహుమంతి విజేత

బహుమతి రావడం ఆనందంగా ఉంది..



ఈ ముగ్గుల పోటీల్లో బహుమతి రావడం సంతోషాన్ని వచ్చింది. 188 మందిలో నాకు మూడవ బహుమతి రావడం మామూలు విషయం కాదు, వచ్చే సంవత్సరం ముగ్గుల పోటీల్లో ప్రథమ బహుమతి సాధిస్తాను. ఏబీఎన్ - ఆంధ్రజ్యోతి వారు ఇలాంటి ముగ్గుల పోటీలను నిర్వహిస్తూ మహిళలను ప్రోత్సహిస్తున్నారు. గతంలో కూడా ఈ పోటీల్లో పాల్గొని పలు ప్రోత్సాహక బహుమతులు సాధించాను.

- హేమలత, తృతీయ బహుమతి విజేత

పోటీల నిర్వాహణ బాగుంది...



ముత్యాల ముగ్గుల పోటీలనిర్వాహణ భాగా ఉంది. ఏబీఎన్ - ఆంధ్రజ్యోతి వారు ఈ పోటీలను నిర్వహిస్తున్న ప్రతి సారి నేను హాజరవుతున్నాను. ఏదో ఒక బహుమతి గెలుచుకున్న, గెలువకపోయిన బాధపడటం లేదు. ప్రతిసారి ముగ్గుల పోటీలకు వచ్చినప్పుడల్లా చాలా మంది మహిళలతో పరిచయం ఏర్పడి స్నేహితులమవుతున్నాం. నిష్పక్షపాతంగా ఈ పోటీలను నిర్వహిస్తున్నందుకు ఆంధ్రజ్యోతికి ధన్యవాదాలు.

- డీ. సువర్ణలత

పోటీల్లో న్యాయనిర్ణేతగా ఉండటం సంతోషంగా ఉంది...



ఏబీఎన్ - ఆంధ్రజ్యోతి వారు నిర్వహించిన ముగ్గుల పోటీలకు న్యాయనిర్ణేతగా వ్యవహరించడం సంతోషంగా ఉంది. ఇప్పటి వరకు మూడు సార్లు న్యాయనిర్ణేతగా నిర్వహించాను నిష్పక్షపాతంగా ముగ్గుల విజేతలను ఎంపిక చేయడం జరిగింది. గతంలో ఒకసారి తాము ఎంపిక చేసినటువంటి విజేతకు రాష్ట్రస్థాయి మొటి బహుమతి వచ్చింది. ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరు వివిధ ముగ్గులతో ప్రధర్శించారు.

- లత, న్యాయనిర్ణేత

ఆంధ్రజ్యోతికి కృతజ్ఞతలు..



ముగ్గులకు సంబంధించి మహిళలను ప్రోత్సహిస్తున్న ఏబీఎన్ - ఆంధ్రజ్యోతికి కృతజ్ఞతలు, గత కొన్ని సంవత్సరాలుగా ఈ పోటీలకు నన్ను న్యాయ నిర్ణేతగా ఆహ్వానిస్తున్నారు. ఎలాంటి పక్షపాతం లేకుండా విజేతల ఎంపిక చేస్తున్నాం. పాల్గొన్న వారిలో అధిక శాతం మందికి బహుమతి ఇవ్వ డం ఆంధ్రజ్యోతికి మహిళల పట్ల ఉన్న అభిమానానికి అద్దం పడుతుంది. ఈ పోటీలతో ముందస్తుగానే సంక్రాంతి పండగా వచ్చినట్లైది. గెలుపొందిన విజేతలకు శుభాకాంక్షలు.

- యశోద లక్ష్మి, న్యాయనిర్ణేత

పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొనడం ఆనందంగా ఉంది...



ఏబీఎన్ - ఆంధ్రజ్యోతి వారు నిర్వహించిన ముత్యాల ముగ్గుల పోటీల్లో మహిళలు అధికంగా పాల్గొనడం ఆనందంగా ఉంది. గత కొన్ని సంవత్సరాలుగా ఈ పోటీలకు నేను కూడా న్యాయనిర్ణేతగా వ్యవహరిస్తున్నా ను. అన్ని కోణాల నుంచి ముగ్గులను చూసి విజేతలను ఎంపిక చేస్తున్నాం. ఈ పోటీలను నిర్వహిస్తున్న ఏబీఎన్ - ఆంధ్రజ్యోతికి మహిళలందరు అభినంధనలు తెలియజేశారు.

- పద్మావతి, న్యాయనిర్ణేత

ముగ్గుల పోటీలు అంటేనే మహిళలు...



ముగ్గులంటేనే ముందుగా గుర్తువచ్చేది మహిళలు సంక్రాంతి పండగా సందర్భంగా వాకిళ్లన్ని రంగవల్లుల మయమవుతాయి. ఏబీఎన్ - ఆంధ్రజ్యోతి వారు ప్రతి సంవత్సరం మహిళలను ప్రోత్సహించేందుకు ఈ పోటీలను నిర్వహించడం, ఈ పోటీలకు సంబంధించినటువంటి విజేతలకు తాము ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ఇవ్వడం సంతోషంగా ఉంది. ఈ అవకాశం మా కు ఇచ్చినందుకు ఆంధ్రజ్యోతికి కృతజ్ఞతలు.

- డాక్టర్ స్వరూపా రాణి

ముగ్గులు సంస్కృతి, సంప్రదాయానికి ప్రతీకలు

● జిల్లా ఇంటర్ బోర్డు విద్యాధికారి బీనారాణి



ముగ్గులు వేస్తున్న మహిళలు

మందమర్రి, జనవరి6: సంస్కృతి, సంప్రదాయానికి ముగ్గులు ప్రతీకలని జిల్లా ఇంటర్ బోర్డు విద్యాధికారి బీనారాణి పేర్కొన్నారు. ప్రతి మహిళ వారి వాకిళ్లల్లో ముగ్గులు వేయాలన్నారు. శనివారం మందమర్రిలోని కార్మెల్ కళాశాల, పాఠశాలలో 'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి' ఆధ్వర్యంలో టాటా జెమిని టీ, గోల్డ్‌డ్రాప్, డిగ్‌సెల్, అమృత బిందు వారి సౌజన్యంతో నిర్వహించిన జిల్లాస్థాయి ముత్యాల ముగ్గుల పోటీల బహుమతి ప్రదానోత్సవానికి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ముగ్గుల పోటీకి 188 మంది హాజరు కావడం ఒకరకంగా మహిళా చైతన్యానికి నిదర్శనమేనన్నారు. ఈ పోటీలు మహిళల్లో ఐక్యత, స్నేహానికి దోహదపడుతాయన్నారు. చిన్నతనం నుంచి తనకు ముగ్గులు వేయడం అలవాటని తెలిపారు. ముగ్గుల ద్వారానే ఇంటి ఇల్లాలు వాతావరణం తెలుస్తుందన్నారు. ఏబీఎన్-ఆంధ్రజ్యోతి వారు ఇలాంటి పోటీలు నిర్వహించడం మహిళల పట్ల వారికున్న గౌరవాన్ని తెలియజేస్తుందన్నారు. మహిళలు వేసిన ముగ్గులు ఎంతగానో ఆకట్టుకున్నాయి ఆమె పేర్కొన్నారు. ఈ పోటీల విజేతల బహుమతి ప్రదానోత్సవంలో పాల్గొనడం మర్చిపోలేని అనుభూతి అని చెప్పారు.

డాక్టర్ స్వరూపారాణి మాట్లాడుతూ ఈ పోటీల ద్వారా మహిళల్లో స్నేహ సంబంధాలు పెరుగుతాయన్నారు. ముగ్గులు వేయడం ఒక గొప్ప కళ అని, అనుభూతి అని తెలిపారు. ఈ ముగ్గులు వేసే కళ కేవలం మహిళలకే సొంతమన్నారు. మంచిర్యాల ఆంధ్రజ్యోతి స్టాఫ్ రిపోర్టర్ ఎండీ మునీర్ మాట్లాడుతూ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాల్లో పెద్దఎత్తున ముగ్గుల పోటీలు నిర్వహిస్తూ మహిళలను ప్రోత్సహిస్తుందన్నారు. ఈ పోటీల ద్వారా గెలుపొందిన విజేతలు రాష్ట్రస్థాయిలో కూడా బహుమతులు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. కాగా ఈ సందర్భంగా విద్యార్థులు ప్రధర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం గెలుపొందిన ప్రథమ విజేత గాదె లతకు రూ.5వేల నగదును డీఐఈఓతో పాటు డాక్టర్ స్వరూపారాణి, న్యాయనిర్ణేతలు యశోద లక్ష్మి పద్మావతి, ఆంధ్రజ్యోతి సిబ్బంది అందజేశారు. అదే విధంగా ద్వితీయ బహుమతి సాధించిన సౌమ్య తులసి, తృతీయ బహుమతి సాధించిన హేమలతకు రూ.3వేలు, 2వేల బహుమతులను అందజేశారు. అదే విధంగా ఏబీఎన్-ఆంధ్రజ్యోతి పది మంది ఉత్తమ ముగ్గులు వేసిన విజేతలకు రూ.500 చొప్పున అందజేశారు. అంతేకాకుండా 25 ప్రోత్సాహక బహుమతులు కూడా అందజేశారు. అంతేకాకుండా పోటీల్లో పాల్గొన్న మహిళలు అరటిపండ్లు, సామోసలు ఇచ్చారు. మందమర్రి టాటా జెమిని వారు పది ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. డిగ్‌సెల్ కంపెనీ వారు లక్కీడ్రా ద్వారా ముగ్గురు మహిళలకు బహుమతులు అందజేశారు. కార్మెల్ కళాశాల, పాఠశాల నిర్వాహకులు న్యాయ నిర్ణేతలను ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రజ్యోతి సిబ్బంది, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

మంచిర్యాల

'గిరిజనుల సమస్యల పరిష్కారానికి కృషి'

దండేపల్లి జనవరి 6: గిరిజన గ్రామాల్లో నెల కొన్న సమస్యల పరిష్కారం కోసం పోలీసు శాఖ ప్రత్యేక దృష్టి సారిస్తూ పరిష్కారించేందుకు కృషి చేస్తామని దండేపల్లి ఎస్సై తోట సంజీవ్ అన్నారు. దండేపల్లి పోలీసుస్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావే శంలో మాట్లాడుతూ ఇటీవల మండలంలోని అన్ని గిరి జన గ్రామాలను పోలీసు శాఖ అధ్వర్యంలో గిరిజన సమస్యలపై సందర్శించమన్నారు. గిరిజనులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి వారి సమస్యలను తెలు సుకున్నమన్నారు. గిరిజనుల సమస్యల పరిష్కారం కోసం సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి సమ స్యలను పరిష్కారించేందుకు కృషి చేస్తామన్నారు.

అవీ ఇవీ..

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

నస్పూర్, జనవరి 6: భారతీయ జనతా పార్టీ అభివృద్ధి కోసం, సమస్యల సాధన కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందని ఓబీసీ జిల్లా అధ్యక్షుడు లింగన్నపేట విజయ్‌కుమార్ అన్నారు. నస్పూర్ మండలం ఊరు శ్రీరాంపూర్‌లో శనివారం ఓబీసీ మండల సమావేశం అధ్యక్షుడు పిట్టల రాజు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అభివృద్ధితో పాటు ఓబీసీ ఉన్నతి కోసం కూడా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మండల ఓబీసీ పూర్తి స్థాయి కమిటీని ప్రకటించారు. మండల ఉపాధ్యక్షుడిగా ఆనందం ప్రశాంత్, కొత్తగొండ మహేశ్, ఎ.సతీశ్, నడిగొట్టి రాజ్‌కుమార్, ఉచిత మధు, కొలిపాక శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శులుగా రణధీర్, నిజాంపేట శివ, కోశాధికారులుగా అశోక చక్రవర్తి, రింగం శివ, కార్యదర్శులుగా గుండ తిరుపతి, మచ్చ రమేశ్, లింగం బుచ్చయ్య, సాయిక్రిష్ణ, సాయి ప్రసాద్, తాటికొండ లక్ష్మీనారాయణను నియమించారు.

జాగృతి మండల కన్వీనర్‌గా రాంమోహనచారి

శ్రీరాంపూర్, జనవరి 6: తెలంగాణ జాగృతి శ్రీరాంపూర్ కన్వీనర్‌గా కొండపర్తి రాంమోహనచారిని నియమించినట్లు జిల్లా కోశాధికారి పడాల వెంకటేశంగౌడ్ పేర్కొన్నారు. శనివారం ఆయన శ్రీరాంపూర్‌లో విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించడమే లక్ష్యంగా జాగృతి సంస్థ పని చేస్తున్నదన్నారు. సమావేశంలో జిల్లా ఆరోగ్య విభాగం కన్వీనర్ శివ, చెన్నూరు నియోజకవర్గ కన్వీనర్ రాజశేఖర్, జైపూర్ మండల కన్వీనర్ రమేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

దండేపల్లి జనవరి 6: మండలంలోని ద్వారక గ్రామానికి చెందిన రావవేని సత్తయ్యకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును శుక్రవారం గ్రామ సర్పంచ్ ఇప్ప భూమయ్య, ఎంపీటీసీ ఇప్ప సురేందర్ అందజేశారు. ఇటీవల సత్తయ్య అనారోగ్యం గురై ఆసుపత్రిలో చేరాడు. బాధితుడు సత్తయ్యకు మంజూరైన రూ. 30వేల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు జోగినపల్లి అశోక్, శ్రీనివాస్, గ్రామస్థులు ఉన్నారు.

పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలి

దండేపల్లి జనవరి 6: మండలంలోని ప్రైవేట్ విద్యాసంస్థలో ప్రభుత్వ నిబంధనాలు పాటించని పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకుడు దుంపల రంజిత్‌కుమార్ డిమాండ్ చేశారు. దండపల్లిలో శనివారం మండల విద్యాధికారి రాజయ్యను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రైవేటు పాఠశాలలో ఇష్టనుసారంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో రాజు, సాయికృష్ణ, తదితరులు ఉన్నారు.

స్వచ్ఛ మంచిర్యాల కోసం పాటుపడాలి

▸▸ మునిసిపల్ చైర్‌పర్సన్ వసుంధర

మంచిర్యాల టౌన్, జనవరి 6: మంచిర్యాల మునిసిపాలిటీని స్వచ్ఛ పట్టణంగా తీర్చి దిద్దేందుకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని చైర్‌పర్సన్ మామిడిశెట్టి వసుంధర పిలుపునిచ్చారు. మునిసిపాలిటీ ఆధ్వర్యంలో స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో భాగంగా శనివారం మున్సిపాల్ సమావేశ మందిరంలో ఐకేపీ సిబ్బంది, మునిసిపల్ సిబ్బంది, కౌన్సిలర్లకు స్వచ్ఛతపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ మంచిర్యాల మునిసిపాలిటికి స్వచ్ఛతలో జాతీయస్థాయిలో గుర్తింపు తీసుకురావాలని కోరారు.

మునిసిపల్ కమిషనర్ చింత శ్రీకాంత్ మాట్లాడుతూ పట్టణాన్ని స్వచ్ఛతగా ఉంచేందుకు పారిశుధ్యంపై ప్రజలను చైతన్య పరచాలని కోరారు. బహిరంగ మలమూత్ర వి సర్జనలేని పట్టణంగా సాధించేందుకు సహకరించాలని సూచించారు. బహిరంగ మలమూత్ర విసర్జన, చెత్త సేకరించి ప్రజలనుంచి దూరంగా రవాణా చేయడమే స్వచ్ఛ సర్వేక్షణ్ లక్షణాలని తెలిపారు. మునిసిపాలిటీ ఆధ్వర్యంలో పంపిణీ చేసిన చెత్త బుట్టలను ప్రజలు విరివిగా వినియోగించేలా చైతన్య పరచాలని సూచించారు. ప్రజలు తమకు అందజేసిన ఆకుపచ్చ బుట్టను తడి చెత్త కోసం, నీలం రంగు బుట్టను పొడి చెత్తకోసం వినియోగించాలని కోరారు. అలాగే ప్లాస్టిక్ కవర్ల నిషేధానికి ప్రజలు సహకరించాలని కోరారు. స్వచ్ఛ సర్వేక్షణ్ కోసం సక్రమంగా విధులు నిర్వహించే సిబ్బందికి ప్రోత్సాహకాలు అందించనున్నట్లు తెలిపారు. అనంతరం అంకితభావంతో విధులు నిర్వహించి, స్వచ్ఛతకు సహకరించిన పలువురు సిబ్బందికి ఈ సందర్భంగా బహుమతులు పంపిణీ చేశారు. సదస్సులో మునిసిపల్ ఇంజనీర్ సాంబయ్య, ఏఈ నరసింహస్వామి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ అజీం, టీపీఎస్ యశ్వంత్, టీపీబీవో అశోక్ , ఐకేపీ మహిళలు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ వసుంధర


ప్రోత్సాహక బహుమతులు అందజేస్తున్న చైర్‌పర్సన్

▸▸ బ్రాండ్ అంబాసిడర్‌గా 'గుండేటి'..

స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమాన్ని పట్టణంలో విస్తృతంగా ప్రచారం చేసేందుకుగాను ఉపాధ్యాయుడు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత గుండేటి యోగేశ్వర్‌ను నియమించినట్లు కమిషనర్ చింత శ్రీకాంత్ పేర్కొన్నారు. గ్రీన్ కార్ప్స్ రాష్ట్ర శిక్షకుడుగా కూడా పని చేస్తున్న యోగేశ్వర్ పర్యావరణ పరిరక్షణకు తన వంతు కృషి చేస్తారని కమిషనర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గుండేటిని చైర్‌పర్సన్ వసుంధర ఆధ్వర్యంలో అధికారులు ఘనంగా సన్మానించారు.

ప్రజ్ఞాభారతి డైరీ ఆవిష్కరణ

మంచిర్యాల అర్బన్, జనవరి 6: ప్రజ్ఞా భారతి డైరీని మంచిర్యాల డీసీపీ వేణుగోపాల్ రావు శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ సమైఖ్యత, జాతీయ సమస్యలపై పరిష్కారం కనుకొనడంలో మేధావులు తమ వంతు పాత్ర నిర్వహించాలని డీసీపీ వేణుగోపాల్‌రావు అన్నారు. ప్రజ్ఞా భారతి ఈ దిశగా పని చేస్తున్నందుకు అభినందనలు తెలుపుతూ నూతన సంవత్సర డైరీని ఆవిష్కరించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజ్ఞా భారతి తమ సహకారం సంపూర్ణంగా అందిస్తుందని అధ్యక్షుడు డాక్టర్ సూర్యనారాయణ అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు డేగ రవిందర్, కోశాధికారి కండె కృష్ణ, ప్రెస్ రిలేషన్ అధికారి సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమి నగర్‌లో పోలీసుల పర్యటన

మంచిర్యాల అర్బన్, జనవరి 6 : మంచిర్యాల పట్టణంలోని జన్మభూమి నగర్ రాముని చెరువు పార్కును ఏసీపీ గౌస్‌బాబా, షీటీం ఎస్సై సుమన శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా కాలనీ వాసుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా జన్మభూమి నగర్ ట్రాఫిక్ సమస్య, భూకబ్జాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ సందర్భంగా కాలనీ వాసులు పోలీసు అధికారులను సన్మానించారు. కార్యక్రమంలో మహిళా ఆర్గనైజర్ అత్తి సరోజ, కాలనీ వాసులు పాల్గొన్నారు.

'ఇంటర్‌నెట్ సేవలను పునరుద్ధరించాలి'



దండేపల్లి జనవరి 6: గిరిజనుల- లంబాడాల మధ్య జరుగుతున్న వివాదాలతో కొద్ది రోజుల నుంచి మండలంలో నిలిచిపోయిన ఇంటర్‌నెట్ సేవాలను వెంటనే పునరుద్ధరించాలని అంబేద్కర్ సంఘం నాయకులు శనివారం దండేపల్లిలో తహసీల్దార్ దత్తు ప్రసాద్‌రావును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ 10 రోజుల నుంచి మండలంలోని ఇంటర్‌నెట్ సేవలు నిలిచిపోవడంతో సెల్‌ఫోన్ వినియోగదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల ఉద్యోగుల కోసం దరఖాస్తులు చేసుకోనే నిరుద్యోగులు ఎలా అన్‌లైన్ చేసుకోవాలంటు ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అంబెద్కర్ సంఘం మండల అధ్యక్షుడు లింగంపల్లి బాపు, ఎస్సీ ఎస్టీ ఐక్య వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జిల్లాపెల్లి శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు గోళ్ల రాజమల్లు, నాయకులు మ్యాడ దయాకర్, బానుచందర్ ఉన్నారు.

'టీఆర్ఎస్ పాలనతో విసిగిపోయిన ప్రజలు'

▸▸ నూతన నాయకత్వం వస్తేనే సమస్యలకు పరిష్కారం: మాజీ ఎమ్మెల్సీ

మంచిర్యాల టౌన్, జనవరి 6: టీఆర్ఎస్ ప్రభుత్వ పాలనతో ప్రజలు విసిగి పోయారని మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేంసాగర్‌రావు అన్నారు. గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా శనివారం ఆయన సతీమణి కొక్కిరాల సురేఖతో కలిసి మంచిర్యాల జిల్లా కేంద్రంలోని పాత మంచిర్యాలలో పర్యటించారు. ఈ సందర్భంగా 26వ వార్డు మహిళలు పెద్ద ఎత్తున మంగళహారతులతో ప్రేంసాగర్‌రావు దంపతులకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రేంసాగర్‌రావు మాట్లాడుతూ ప్రజల సమస్యలు స్వయంగా తెలుసుకునేందుకే గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్రంలో పాలన పూర్తిగా స్తంబించిందని, ప్రజలంతా నిత్యం సమస్యలతో అల్లాడుతున్నారని అన్నారు. నియోజకవర్గంలో ప్రజలంతా నూతన నాయకత్వం కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో కొక్కిరాల సురేఖ, మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు పడాల మాదవి శ్రీనివాస్, పెంట రజిత రమేష్, రౌతు రజిత, ఉషారాణి అశోక్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కమలాకర్‌రావు, మాజీ కౌన్సిలర్‌లు బుద్దార్థి రాంచందర్, దాసరి లచ్చన్న, నాయకులు కొల్లూరి భీమయ్య, పెంట శ్రీనివాస్, పల్లవి, శ్రీదేవి, కళావతి, పాల్గొన్నారు.


ప్రేంసాగర్‌రావు దంపతులకు స్వాగతం పలుకుతున్న మహిళలు

▸▸ ఆర్థిక సహాయం..

దండేపల్లి జనవరి 6: మండలంలోని గూడెం మ్యాదరిపేట గ్రామాలోని ఇటీవల మృతి చెందిన నిరుపేద కుటుంబాలను మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేంసాగర్‌రావు శనివారం పరామర్శించి ఆర్థిక సాయం చేశారు. గూడెంలో దమ్మ రాజయ్య, మ్యాదరిపేటలో బల్సు బుచ్చయ్య కుటుంబాలకు రూ. 5 వేల చొప్పున ఆర్థిక సహాయం మాజీ ఎమ్మెల్సీ పిఎస్ఆర్ అందజేశారు. గూడెం పిఏసీఎస్ చైర్మన్ తోట లక్ష్యయ్య, మాజీ ఎంపీపీ జాబె కాంతరావు ఉన్నారు.

మంచిర్యాల రూరల్, జనవరి 6: హాజీపూర్ మండలంలోని కర్ణమామిడి గ్రామానికి చెందిన ఐత స్వామి కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్సీ ప్రేంసాగర్‌రావు శనివారం రూ. 5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఐత స్వామి కరెంట్ షాక్‌కు గురై చేతులకు, కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ గౌడ్, శేఖర్, చుంచు ఆనంద్, కుటుంబరావు, శ్రీశైలంగౌడ్, సతీష్, ప్రవీణ్ పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు కృషి చేయాలి

బెల్లంపల్లి టౌన్, జనవరి 6: ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంటులో ఆమోదం తెలిపే విధంగా కేంద్ర ప్రభుత్వంపై ముఖ్యమంత్రి కేసీఆర్ ఒత్తిడి తేవాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర నాయకుడు మల్లారపు చిన్నరాజం, జిల్లా నాయకుడు నక్కకృష్ణ, 15వ వార్డు ప్రెసిడెంట్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. వర్గీకరణకు రాష్ట్రంలో శాంతియుతంగా ఉద్యమిస్తున్న నాయకులను సీఎం కేసీఆర్ పోలీసుల నిర్బంధాలు ప్రయోగించి అక్రమ అరెస్టులకు పాల్పడడం గర్హనీయమన్నారు. మోదీ పాలనలో దేశంలో దళితులపై అగ్రవర్ణాల హత్యలు, దాడులు, దౌర్జన్యాలు పెరిగిపోతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో అరెస్ట్ చేసిన ఎమ్మార్పీఎస్ నాయకులను బేషరతుగా విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.

ప్రహరీ నిర్మాణం పూర్తయ్యేదెన్నడో..?

» ఇబ్బందుల్లో కస్తూర్బా పాఠశాల విద్యార్థులు.. » పట్టించుకోని అధికారులు

బెల్లంపల్లి టౌన్, జనవరి 6: పట్టణ శివారులోని గురిజాల రోడ్‌లోగల కస్తూర్బా బాలికల ఉన్నత పాఠశాలకు ప్రహరీ లేక పోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రధాన రహదారి పక్కనే ఉండడంతో నిత్యం పశువులు రావడం, వేలా పాలా లేకుండా విద్యార్థుల వద్దకు వారి బంధువులు వస్తూ ఉండడంతో తరగతుల నిర్వహణకు ఆటంకాలు ఎదురౌతున్నట్లు తెలుస్తోంది. 2014వ సంవత్సరంలో ఏర్పాటైన ఈ పాఠశాలలో ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు 186 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. గతంలో ఈ పాఠశాలకు ప్రహరీ మంజూరు కాగా నిర్మాణ పనులు చేపట్టిన ఓ గుత్తెదారు పిల్లర్స్ అసంపూర్తిగా నిర్మించి వదిలేసి వెళ్లాడని పలువురు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా ఈ పాఠశాలకు ప్రహరీ లేక పోవడంతో ఎంతో కష్టపడి పెంచిన పూల మెక్కలు, ఇతర మెక్కలు పశువులపాలౌతున్నాయి. రోడ్డు పక్కన ఉండడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అని విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు. ఈ విషయమై సంబంధిత ఇంజనీర్ అధికారుల పర్యవేక్షణ లోపంతో నేటికి ప్రహరీ నిర్మాణ పనులు చేపట్టక పోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి వెంటనే స్పందించి బెల్లంపల్లిలో గల కస్తూర్బా పాఠ శాలకు ప్రహరీ నిర్మించేలా సత్వర చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



కస్తూర్బా పాఠశాల ప్రహరీ నిర్మాణానికి పిల్లర్స్ పోసి వదిలేసిన కాంట్రాక్టర్

అవీ ఇవీ...

[redacted]

మేడారం జాతరను జాతీయ పండుగగా గుర్తించాలి

బెల్లంపల్లి టౌన్, జనవరి 6: రాష్ట్రంలో వంద సంవత్సరాల నుంచి సాగుతున్న సమక్క, సారలమ్మ జాతరను కేంద్ర ప్రభుత్వం జాతీయ పండుగగా గుర్తించాలని టీఆర్ఎస్ పార్టీ నాయకుడు కొలిపాక శ్రీనివాస్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ జాతరకు దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల నుంచి గిరిజన ప్రజలు కోట్లాది మంది హాజర వుతారని ఇది మూమ్మాటికి జాతీయ పండుగ అని పేర్కొన్నారు. ఈ జాతరను జాతీయ పంగుగగా కేంద్ర ప్రభుత్వం గుర్తించాలని ఇందుకు ఎంపీలు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ఆయన కోరారు.

మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

బెల్లంపల్లి , జనవరి 6 : బెల్లంపల్లి పట్టణానికి చెందిన అక్బర్ అలీ గుండె పోటుతో మృతిచెందిన విషయం తెలుసుకుని ఆయన ఇంటికి వెళ్లి ఆయన కుటుంబాన్ని శనివారం ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పరామర్శించారు. అక్బర్ అలీ కుటుంబానికి సంతాపం తెలిపారు. ఆయన వెంట 7వ వార్డు కౌన్సిలర్ యూసుఫ్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని మోదీ దిష్టిబొమ్మ దహనం

బెల్లంపల్లి టౌన్, జనవరి 6: ట్రిపుల్ తలాక్‌పై మోదీ ప్రభుత్వం రాజ్యసభలో బిల్లును ఆమోదించకుండా ఆ బిల్లును ఏఐసీసీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ అడ్డుకుంటున్నారని పేర్కొంటు బీజేపీ నాయకులు రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను దహనం చేయడాన్ని నిరసిస్తూ శనివారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి కాంటాచౌరస్తాలో ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా టీపీసీసీ కార్యదర్శి మత్తమారి సూరిబాబు, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి చిలుముల శంకర్‌లు మాట్లాడుతూ ట్రిపుల్‌తలాక్‌పై రాహుల్ గాంధీ రాజ్యసభలో సభా సంఘం ఏర్పాటు చేయాలని మాట్లాడితే చేతకాని బీజేపీ ప్రభుత్వం ఈ విషయాన్ని వక్రీకరించిందని తెలిపారు. బీజేపీ నాయకులు రాహుల్ గాంధీ దిష్టిబొమ్మనుర దహనం చేయడం అమానుషమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎండి అఫ్జల్, కంకటి శ్రీనివాస్, బర్రె మదునయ్య, గెల్లి జయరాం, లెంకల శ్రీని వాస్, అంకం రవి, నల్ల చక్రపాణి, రాజబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

బెల్లంపల్లి టౌన్, జనవరి 6: టీఎస్‌యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం 2018 కాలసూచిని శనివారం బెల్లంపల్లి సబ్ కలెక్టర్ పాముల సాయి రాహుల్ రాజ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఎండి యాకుబ్‌ఖాన్, బి నరసింహ స్వామిలు మాట్లాడారు. ఉపాధ్యయుల సమస్యలు పరిష్కరించడంలో టీఎస్ యూటీఎఫ్ రాజీలేని పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ నాయకులు కళ మోహిని, భబిత, శ్రీనివాస్, అక్బర్ అలీ పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



రాయితీ గొర్రెలు విక్రయిస్తే కఠిన చర్యలు

సందీప్, పశువైద్యాధికారి, భీమిని

ఆంధ్రజ్యోతి : సబ్సిడీపై గొర్రెలు, విత్తనాలు అందజేస్తున్నారా ?

వైద్యుడు: 50 శాతం సబ్సిడీపై ఎస్ఎస్‌జీ 5 కిలోల గడ్డి విత్తనాల బస్తాను రూ. 98.75 చెల్లిస్తే ఈ విత్తనాలను రైతులకు అందజేస్తున్నాం. గొల్లకుర్మ కులస్థులకు 75 శాతం సబ్సిడీపై అందజేశాం. వీరిలో భీమిని మండలంలో 476 మందికి గానూ 238 మందికి అందిచగా వీటిలో 130 గొర్రెలు చనిపోయాయి, వీటిలో 59 బీమా క్లైమ్‌కు పంపాం. కన్నెపల్లి మండలంలో 280 గానూ 140 మందికి లాటరీ ద్వారా అందిచాం.

ఆంధ్రజ్యోతి : చలి కాలంలో గొర్రెలకు వ్యాధులు సోకే అవకాశం ఉందా?

వైద్యుడు : చలికాలంలో మంచు కారణంగా గొర్రెల్లో న్యూమోనియా, బ్రాంకైంటిస్ లాంటి వ్యాధులు సోకే అవకాశం ఉంది. జీవాల అనారోగ్యం తీవ్రతలను బట్టి పశువైద్య సిబ్బంది సలహాలు తీసుకోవాలి.

ఆంధ్రజ్యోతి: గాలికుంటు, నట్టల నివారణ టీకాలను వేస్తున్నారా ?

వైద్యుడు : మండలంలో అన్ని గ్రామాల్లో ప్రతీ సంవత్సరం రెండుసార్లు గాలికుంటు వ్యాధి టీకాలను వేస్తున్నాం. డిసెంబర్ 29 నుంచి జనవరి 13 వరకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేస్తాం. - **భీమిని**

బెల్లంపల్లిలో అఖిలపక్షం రాస్తారోకో

బెల్లంపల్లి టౌన్, జనవరి 6: అక్రమంగా పోలీసులు అరెస్ట్ చేసీన మందకృష్ణ మాదిగను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బెల్లంపల్లి పట్టణంలో శనివారం ఎమ్మార్పీఎస్, అఖిలపక్ష పార్టీలు సీపీఐ, కాంగ్రెస్, న్యూడెమో క్రసీ, పార్టీల ఆధ్వర్యంలో బెల్లంపల్లి ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ కార్యదర్శి మత్తమారి సూరిబాబు, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి చిలుముల శంకర్, సీపీ ఐ పట్టణ కార్యదర్శి మం తెన మల్లేశ్, సీనీయర్ జిల్లా నాయకుడు చిప్ప నర్సయ్య, న్యూడె మోక్రసీ జిల్లా నాయకుడు ఎండి చాంద్‌పాషా, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు మల్లారపు చిన్న రాజంలు మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఎస్సీ వర్గీకరణపై దోబుచులాట ఆడుతూ దళితులకు తీరని ద్రోహం చేస్తున్నారని ఆరోపించారు. హైదరాబాద్‌లో శాంతియుతంగా ఆందోళన చేస్తున్న మందకృష్ణను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయడం అమానుషమన్నారు. మందకృష్ణను తక్షణమే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపేట్టేందుకు ముఖ్య మంత్రి కేసీఆర్ కేంద్రంపై ఒత్తిడితేవాలని డిమాండ్ చేశారు. లేక పోతే రాష్ట్ర వాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపుడు తామని ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని వారు హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో అఖిలపక్ష నాయకులు ఎండీ అఫ్జల్, కంకటి శ్రీనివాస్, తాళ్లపెల్లి మల్లయ్య, పుల్లూరు మల్లయ్య, బర్రె మదునయ్య, గెల్లి జయరాం, లెంకల శ్రీనివాస్, అంకం రవి, నల్ల చక్రపాణి, రాజబ్రహ్మం, ఆడెపు మహేశ్, ఎస్‌కే బాబ, ఎల్ ఆకాశ్, రత్నం రాజం, ఐలయ్య, నక్కకృష్ణ, దుర్గయ్య, సముద్రాల మురళి, తదితరులు పాల్గొన్నారు



రాస్తారోకో చేస్తున్న అఖిలపక్షం నాయకులు

పాఠశాలల సందర్శన

భీమిని, జనవరి 6 : మండలంలోని వెంకటాపూర్, వీగాం గ్రామాల్లోని ఉన్నత పాఠశాలలను స్టేట్ రిసోర్స్ పర్సన్స్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు పాఠశాలల్లో త్రీఆర్స్, ఎల్ఈపీ, సీసీఈ రికార్డులను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ 6 నుంచి 10 వ తరగతి లోపు విద్యార్థులకు 5 కిలోల లోపు, ఐదో తరగతి విద్యార్థులకు 3.50 కిలోలలోపు, 1,2 వ తరగతి విద్యార్థులకు 2.50 కిలోల లోపు బరువు ఉండేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆయా పాఠశాలల ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ రిసోర్స్ పర్సన్స్ కే. సంతోష్, పి. చంద్రశేఖర్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వసుంధర, శ్రీధర్‌లు, ఉపాధ్యాయులు ఉన్నారు.

● కాసిపేట మండలంలో....

కాసి పేట: విద్యార్థుల విద్యాసామర్థ్యాన్ని పర్యవేక్షించేందుకు రాష్ట్ర పరిశీలకులు కర్రె రమేష్, శ్రీనివాస్‌లు మండలంలో పర్యటించారు. పిల్లల హాజరు శాతాన్ని పెంచేందుకు ఉపాధ్యాయులు ఎస్ఎంసీ కమిటీ కృషి చేయాలన్నారు. విద్యార్థులు పరీక్షల్లో రాణించి మెరుగైన ఫలితాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో దామోధర్, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

అగర్వాల్ మృతి వ్యాపార సంఘానికి తీరని లోటు

బెల్లంపల్లి టౌన్, జనవరి 6: ప్రముఖ వస్త్ర వ్యాపారి రతన్‌లాల్ అగర్వాల్ మృతి వస్త్ర వ్యాపార సంఘానికి తీరని లోటని సంఘం నాయకులు పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని క్లాత్ మర్చంట్స్, హోల్‌సెల్, రిటేల్ వస్త్ర వ్యాపారులు దుకాణాలను సంతాప సూచకంగా బంద్ పాటించారు. ఈ సందర్భంగా వస్త్ర వ్యాపార సంఘం కన్వీనర్ శ్రీతేజ్ ప్రకాశ్ అగర్వాల్, కార్యదరి, బాలాజి ప్రసాద్ సోని, సభ్యులు రాదే శ్యాంలాహోటీ, రంగరామన్న, ముర్కురు చద్రయ్య, కొలిపాక శ్రీనివాస్, మంతెన కిరణ్, నల్ల చక్రపాణి, భాస్కర్‌లు ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. బెల్లంపల్లి పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవెత్త రతన్‌లాల్ అగర్వాల్ 1942లో రాజస్తాన్‌లో జన్మించారన్నారు. అంతేకాకుండా 1967లో మొదటి సారి గా బెల్లంపల్లి పట్టణంలో బాంబే డయింగ్ ఫ్యాన్సీ క్లాత్‌షోరుంను ప్రారంభించారని తెలి పారు. ఉమ్మడి జిల్లాలో ఇదే మొదటి క్లాత్‌షోరూం అని వారు తెలిపారు.



రతన్‌లాల్ అగర్వాల్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న వ్యాపార సంఘం నాయకులు

● బీజేపీ ఆధ్వర్యంలో...

బెల్లంపల్లి: బెల్లంపల్లి పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపార వేత్త రతన్‌లాల్ అగర్వాల్ మృతి తీరని లోటనీ బీజేపీ నాయకులు శనివారం తెలిపారు. బెల్లంపల్లిలో తొలిసారిగా అతి పెద్ద వస్త్ర దుకాణం ఏర్పాటు చేసిన గొప్ప వ్యక్తి అన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బీజేపీ కోశా ధికారిగా, జిల్లా ఉపాధ్య క్షుడిగా అనేక పదవులు అధిష్టించారని తెలిపారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటని తెలిపారు.

పులి చర్మం మాయంపై విచారణ చేపడుతున్నాం

జిల్లా అటవీశాఖ అధికారి లక్ష్మణ్ రంజిత్‌నాయక్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అటవీ శాఖాధికారి లక్ష్మణ్ రంజిత్ నాయక్

బెజ్జూరు, జనవరి 6: బెజ్జూరు మండలంలో గత ఏడాది పట్టుబడ్డ పులి చర్మం మాయమైన విషయంలో అన్ని కోణాల్లో విచారణ చేపడుతున్నామని జిల్లా అటవీ శాఖాధికారి లక్ష్మణ్ రంజిత్‌నాయక్ తెలిపారు. శనివారం అటవీ శాఖ కార్యాలయాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పులి చర్మం భద్రపరిచిన గదిని తనిఖీ చేశారు. అనంతరం మాట్లాడుతూ పులి చర్మం మాయమైన కేసులో అటవీ శాఖ అధికారులతో విచారణ చేపడుతున్నామని చెప్పారు. ఈ ఘటనలో ఎంతటి వారున్నా వదిలే ప్రసక్తే లేదన్నారు. ఇప్పటికే జిల్లా ఎస్పీ కార్యాలయంలోనూ. బెజ్జూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఆయన వివరించారు. ఆయన వెంట ఎఫ్‌డీఓ నర్సింహారెడ్డి, రేంజ్ అధికారి రామ్మోహన్ సిబ్బంది ఉన్నారు.

అధికారుల మెడకు బిగిస్తున్న ఉచ్చు..

బెజ్జూరు మండలంలో మహారాష్ట్ర నుంచి పులి చర్మం ఒలిచి ద్విచక్ర వా హనంపై తరలిస్తున్న క్రమంలో నవంబర్ 21, 2016న బెజ్జూరు రేంజ్ పరిధిలోని హేటిగూడ గ్రామ సమీపంలో అటవీశాఖ అధికారులు పట్టుకున్నారు. ఈ మేరకు పులి చర్మం స్వాధీన పర్చుకుని ఇద్దరిపై కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్‌కు పంపించారు. పులిని చంపిన కేసులో మహారాష్ట్రకు చెందిన 13 మందిపై కేసులు సైతం నమోదు చేశారు. పులి చర్మాన్ని అటవీ శాఖాధికారులు స్వాధీన పర్చుకుని సెక్షన్ అధికారి వేణుగోపాల్ సమక్షంలో భద్ర పరుచారు. కాగా ఏడాది అనంతరం పులి చర్మం మాయమవడంతో కలకలం చెలరేగుతున్నది. ఇటీవల సెక్షన్ అధికారి వేణుగోపాల్‌ను పోడు భూముల వ్యవహారంలో నెల క్రితం ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. ఈ మేరకు మరో సెక్షన్ అధికారి శ్రావణ్‌కుమార్‌కు బాధ్యతలు అప్పగించారు. ఈ సమయంలో పులి చర్మం విషయాన్ని బాధ్యతల్లో చూపించక పోవడంపై సెక్షన్ అధికారి శ్రావణ్ అనుమానం వ్యక్తం చేయడంతో ఈ విషయం బయటకు పొక్కింది. అయినప్పటికీ పది రోజులుగా అధికారులు ఈ విషయాన్ని గోప్యంగా ఉంచి అటవీ శాఖాధికారులు విచారణ ప్రారంభించినా పులి చర్మం జాడ కనిపెట్ట లేక పోయారు. అటవీ శాఖాధికారులు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే పులి చర్మం మాయం కావడం చర్చనీయాంశమైంది. ఇప్పటికీ పులి చర్మం ఎవరి వద్ద ఉంది, ఎక్కడ ఉంది అన్న అనుమానాలు ఉన్నాయి. అయినప్పటికీ భద్రత పరిచిన సెక్షన్ అధికారి ఈ పులి చర్మం మరో బీట్ అధికారి వద్ద ఉంచినట్లు చెబుతున్నారు. ఆయన వద్ద కూడా పులి చర్మం లేక పోవడంతో ఎక్కడ మాయమైందన్న దానిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సిబ్బందే మాయం చేశారా లేక ఇతరుల ప్రమేయం ఉందా అన్న అనుమానాలు స్థానికంగా వ్యక్తమవుతున్నాయి.

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు పకడ్బందీ ప్రణాళిక

» కమిషనరేట్ పరిధిలో ఆపరేషన్ స్మైల్ ఫేస్ -4 » రామగుండం అడిషనల్ డీసీపీ (లా అండ్‌ఆర్డర్) రవికుమార్


అధికారులతో మాట్లాడుతున్న డీసీపీ (లా అండ్ ఆర్డర్) రవికుమార్

మంచిర్యాల, జనవరి 6 (ఆంధ్రజ్యోతి) : రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు పకడ్బందీ ప్రణాళిక రూపొందించినట్లు అడిషనల్ డీసీపీ(లాఅండ్‌ఆర్డర్) రవికుమార్ తెలిపారు. ఈ మేరకు శనివారం తన కార్యాలయంలో పోలీస్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మంచిర్యాల బీడబ్ల్యూఓ రవూఫ్‌ఖాన్, డీసీపీఓ ఆనంద్, శాంత, ఎస్సైలు వెంకటేశ్వర్లు, రాజేంద్రప్రసాద్, గంగరాజుగౌడ్, దేవేందర్, తదితరులతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు స్మైల్ ఫేస్-4లో భాగంగా ఐదు సబ్ డివిజన్లకు ఐదు టీములను ఏర్పాటు చేసి ఎస్ఐ స్థాయి అధికారులను నియమించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని శనివారం నుంచి 31వ తేదీ వరకు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. చిరునవ్వులు చిందించాల్సిన బాలబాలికలు చాలా చోట్ల వివిధ రకాల పనుల్లో మగ్గిపోతున్నారని చెప్పారు. హోటళ్లు, ఇటుక బట్టీల్లో, వ్యవసాయ పనుల్లో బాల్యం కరిగిపోతుందని, మరికొందరు భిక్షాటన చేస్తూ గడుపుతున్నారని తెలిపారు. తప్పిపోయిన పిల్లలను గుర్తించి వారి తల్లితండ్రులకు అప్పగించడం, బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించే కార్యక్రమాన్ని కొనసాగిస్తామని బీడబ్ల్యూఓ రవూఫ్‌ఖాన్ తెలిపారు. పిల్లల సమాచారం ఉంటే 9618404384కు ఫోన్ చేయాలని ఆయన సూచించారు.

డయల్ యువర్ 100కు 1862 ఫిర్యాదులు..

మంచిర్యాల, జనవరి 6(ఆంధ్రజ్యోతి) : రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాల శాంతి భద్రతల సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన డయల్ 100సేవలకు డిసెంబర్ నెలలో 1862 అత్యవసర ఫిర్యాదులు రాగా 78 కేసులు నమోదు చేసినట్టు సీపీ విక్రమ్‌జీత్‌దుగ్గల్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. శారీరకమైన నేరాలకు సంబంధించి 182కాల్స్ రాగా వాటిలో 13కేసులు నమోదు చేశామని పేర్కొన్నారు. మహిళలపై నేరాలకు సంబంధించి 151కాల్స్ రాగా 2కేసులు నమోదు అయ్యాయని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు, ఇతర ప్రమాదాలకు సంబంధించి 571కాల్స్ రాగా 52కేసులు నమోదు చేసినట్టు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కంట్రోల్ రూమ్ ఇన్‌చార్జి జీ శ్రీనివాస్, ఎస్ఐ శ్యాసుందర్, హెడ్ కానిస్టేబుల్ వెంకన్న, భాస్కర్, ఐటీకోర్ ఇన్‌చార్జి రాము, పీసీలు సత్యనారాయణ, సుమన్, సంపత్, అనీల్, సతీష్, సత్తయ్య, బాలకృష్ణను సీపీ అభినందించారు.

హాస్టల్ సరుకులు విక్రయించేందుకు యత్నం..

» పట్టుకున్న విద్యార్థులు » వార్డెన్‌పై సస్పెన్షన్ వేటు

» ఇద్దరు తాత్కాలిక ఉద్యోగుల తొలగింపు

కౌటాల, జనవరి 6: కౌటాల మండలంలోని మొగడ్‌దగడ్ ఆశ్రమ పాఠశాలలో సరుకులను అమ్ముకునేందుకు ప్రయత్నించిన వార్డెన్‌తో పాటు ఇద్దరు తాత్కాలిక ఉద్యోగులను విద్యార్థులు పట్టుకున్నారు. శుక్రవారం రాత్రి వార్డెన్ నాందేవ్ సహకారంతో తాత్కాలిక ఉద్యోగులు సంతోష్, సంజీవ్ మూడు క్వింటాళ్ల కంది, పెసర పప్పుతో పాటు రెండు కాటన్ల ఆయిల్ డబ్బాలను అమ్ముకునేందుకు ప్రయత్నించగా విద్యార్థులు పట్టుకున్నారు. విషయం తెలుసుకున్న కౌటాల ఎస్సై అశోక్ విద్యార్థులను నచ్చజెప్పి ఉదయం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కాగా శనివారం ఉదయం విద్యార్థులు పాఠశాల ఎదుట ధర్నా చేశారు. ప్రధానోపాధ్యాయుడు కృష్ణారావు, వార్డెన్ నాందేవ్ తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారని చెప్పారు. వారిని సస్పెండ్ చేసే వరకు తరగతులకు హాజరు కాబోమని తెలిపారు. డీటీడీఓ కృష్ణానాయక్, ఏటీడీఓ శ్రీనివాస్‌రెడ్డి, ఏఎస్సై హనుమండ్లు పాఠశాలకు చేరుకొని విద్యార్థులకు నచ్చ జెప్పారు. డీటీడీఓ కృష్ణానాయక్ విచా రణ చేపట్టి వార్డెన్ నాందేవ్‌ను సస్పెండ్ చేయ డంతో పాటు తాత్కాలిక ఉద్యోగులు సంతో ష్, సంజీవ్‌లను ఉద్యోగం నుంచి తొలగించారు. ఈ విషయంలో ప్రధానోపాధ్యాయుడు కృష్ణారావుపై పూర్తి విచారణ అనంతరం చర్యలు తీసుకుంటామని డీటీడీఓ కృష్ణానాయక్ పేర్కొనడంతో విద్యార్థులు శాంతించారు.


డీటీడీఓకు వినతిపత్రం అందజేస్తున్న విద్యార్థులు

క్రైమ్ బిట్స్..

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి


మృతి చెందిన సాయికృష్ణ

రెబ్బెన, జనవరి 6: మండలంలోని దేవులగూడ సమీపంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో దేవులగూడకు చెందిన అజ్మీర సాయికృష్ణ(18) అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. ఏఎస్సై మల్లయ్య కథనం ప్రకారం.. దేవులగూడకు చెందిన సాయికృష్ణ ఉదయం బైక్(టీఎస్01ఈఈ0542)పై రోడ్డు దాటుతుండగా మంచిర్యాల నుంచి ఆసిఫాబాద్ వైపు వెళ్తున్న లారీ(ఎంపీ33 హెచ్0972) ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు మంచిర్యాలోని ప్రైవేటు ఆరోగ్య కేంద్రంలోని ల్యాబ్‌లో పని చేస్తున్నాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చెరువులో పడి వృద్ధుడు..

భీమారం, జనవరి 6: మండలంలోని నర్సిగాపూర్(బీ) గ్రామానికి చెందిన గొర్లపెల్లి బాపు 50) అనే వృద్ధుడు చెరువులో పడి మృతి చెందాడు. కొద్ది రోజులుగా బాపు మద్యానికి బానిసయ్యాడు. మతిస్థిమ్మితం కోల్పోయి గ్రామంలో తిరుగుతుండే వాడు. శుక్రవారం అతను కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు పరిసరా ప్రాంతాల్లో గాలించారు. అతను కప్పుకున్న దుప్పటి చెరువు గట్టుపై కనిపించడంతో చుట్టు పక్కల వెతికారు. చెరువులో చూడగా మృతదేహం కనిపించింది. దీంతో పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై రాజిరెడ్డి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆటోఢీకొని...

బెల్లంపల్లి టౌన్, జనవరి 6 : మండలంలోని లంబడాతండా- తాళ్లగురిజాల ప్రధాన రహదారిపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో పేరం భూమయ్య(65) అనే వృద్ధుడు మృతి చెందాడని తాళ్లగురిజాల ఎస్సై కిరణ్‌కుమార్ తెలిపారు. భూమయ్య కూలి పనికి వెళ్లి ఇంటికి కాలి నడకన రోడ్డు మీదుగా వెళ్తుండగా ఆటో ఢీ కొటింది, దీంతో తీవ్రంగా గాయపడ్డ భూమయ్య అక్కడిక్కడే మృతి చెందాడు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కాగజ్‌నగర్‌లో చలి తీవ్రతతో ఒకరి మృతి

కాగజ్‌నగర్ టౌన్, జనవరి 6: కాగజ్‌నగర్ పట్టణంలోని నవ్‌గాం బస్తీకి చెందిన బొజ్జ మల్లేష్(68) అనే ఎస్పీఎం రిటైర్డ్ ఉద్యోగి చలికి తట్టుకోలేక శనివారం తెల్లవారుజామున మృతి చెందినట్టు కుటుంబీకులు తెలిపారు. రెండ్రోజులుగా చలి తీవ్రత అధికం కావడంతో పరిస్థితి విషమించి మృతి చెందాడని వారు పేర్కొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 1, 7

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): కృషి రంగంలో లక్ష్యాలు సాధిస్తారు. విందు వినోదాల్లో పాల్గొంటారు. పెద్దల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపి స్తారు. వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి అనుకూలం. వృత్తి, వ్యాపారాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నారులు, ప్రియతముల అంశాలపై దృష్టి పెడతారు. బంధు మిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. పొదుపు పథకాలకు సంబంధించిన సమాచారం అందుకుం టారు. పెట్టుబడుల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది.

మిథునరాశి: (మే21-జూన్21): రియల్ ఎస్టేట్, గృహనిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా లాభి స్తుంది. ఆర్థిక లావాదేవీలు కొలిక్కి వస్తాయి. ఇంటికి సంబంధించి విలువైన వస్తువులు సమకూర్చుకుం టారు. మరమ్మతులకు, సమీక్షలకు అనుకూలం.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సంభాష ణలు, మెయిల్స్ ఉల్లాసం కలిగిస్తాయి. సోదరీసోద రుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు, సమావేశాల్లో కొత్త పరిచయాలు ఏర్పడతాయి. ప్రియతములకు సంబంధించి ముఖ్య సమాచారం అందుకుంటారు.

సింహరాశి: (జూలై24-ఆగస్టు23): శ్రమకు తగిన ఫలితం అందుకుంటారు. వినోదాల కోసం ఖర్చు చేస్తారు. ఆర్థిక అంశాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయ త్నాలు ఫలిస్తాయి. వస్తువుల కొనుగోలులో నాణ్యత గమనించాలి.

కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబర్23): మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. సంతానం విష యంలో శుభపరిణామాలు సంభవం. ప్రేమాను బంధాలు బలపడతాయి. విద్యార్థులు లక్ష్యాలు సాధిస్తారు. ఖర్చులు అంచనాలు మించుతాయి. స్పెక్యులేషన్లు, పెట్టుబడుల్లో నిదానం అవసరం.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వేడుకల్లో పాల్గొంటారు. సినీరాజకీయ రంగాల వారు పట్టుదలతో పనులు పూర్తి చేస్తారు. కుటుంబ వ్యవహారాలపై దృష్టి పెడతారు. దూరంలో ఉన్న కుటుంబ సభ్యులు ఇల్లు చేరతారు. మనసు ఉల్లాసంగా ఉంటుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): స్నేహానుబంధాలు బలపడతాయి. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సమావేశాలు ఫలిస్తాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం అందు కుంటారు. పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): అదనపు ఆదాయం అందుకుంటారు. వృత్తి, వ్యాపా రాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. పెద్దలు, పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధి స్తారు. కొత్త పనుల ప్రారంభం విషయంలో ఆచితూచి ముంద డుగు వేయాలి.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): విరామ కాలక్షేపాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, సమావేశాల్లో పాల్గొంటారు. ఆర్థిక విషయాల్లో గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు. రుణాలు మంజూరవుతాయి. చందాలు, విరాళాలకు ఖర్చు చేస్తారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): స్నేహాను బంధాలు బలపడతాయి. బ్యాంకులు, ఆర్థిక సంస్థ లతో పనులు పూర్తవుతాయి. స్పెక్యులేషన్లు, పందాలు, పోటీల్లో నిదానం అవసరం. బంధుమిత్రు లతో ఉల్లాసంగా గడుపుతారు. ఖర్చులు అంచనాలు మించుతాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

క్రీడల అభివృద్ధికి అధిక ప్రాధాన్యం

» ఎమ్మెల్సీ పురాణం సతీశ్‌కుమార్ » అట్టహాసంగా ప్రారంభమైన సెపక్ తక్రా పోటీలు





లీగ్ మ్యాచ్‌లో తలపడుతున్న నిజామాబాద్- కరీంనగర్ జట్లు, పోటీలకు హాజరైనా ఆయా జిల్లాల క్రీడాకారులు

నస్పూర్, జనవరి 6: తెలంగాణ ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తూ ప్రతి ఏటా బడ్జెట్‌లో రూ. 100 కోట్లను కేటాయిస్తోందని ఎమ్మెల్సీ పు రాణం సతీశ్‌కుమార్ అన్నారు. తెలంగాణ స్థాయి నా ల్గవ అంతర్ జిల్లాల సెపక్ తక్రా పోటీలను నస్పూర్ కా లనీలో శనివారం సాయంత్రం ఎమ్మెల్సీ సతీశ్‌కుమార్, ఎమ్మెల్యే దివాకర్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్సీ సతీష్‌కుమార్ మాట్లాడుతూ గ్రామీణ క్రీడలను ప్రోత్సహించడానికి ప్ర భుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. క్రీడాకారుల్లో దాగిన నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఇలాంటి పోటీలను నిర్వహించాల్సినవరం ఎంతైన ఉన్నదన్నారు. ప్రతిభను చాటేందుకు ఈ వేదికలు అవసరమని, ఇక్కడే వారిలో ఉన్న ప్రతిభ బయటకు వస్తుందన్నారు. క్రీడల్లో నై పుణ్యంలో కలిగి ఉన్నట్లయితే విద్యాలో, ఉద్యోగాల్లో రిజ ర్వేషన్లను ఉపయోగించుకునే అవకాశం ఉందన్నారు. చిన్న నాటి నుంచి ఆయా క్రీడల్లో మెరికల్లా రాణిస్తే మం చి గుర్తింపు లభిస్తుందని, తద్వారా ఎన్నో అవకాశాలను దక్కించుకునే వీలు కలుగుతుందన్నారు.

సెపక్ తక్రా అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రేం రాజ్ మాట్లాడుతూ ఉమ్మడి తెలంగాణలో మహబూబ్‌న గర్ మినహా అన్ని జిల్లాలు పోటీలకు హాజరయ్యాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 31 జిల్లాల్లో పూర్తి స్థాయిలో జిల్లా కమిటీలను వేసి క్రీడను మరింత అభి వృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సమావేశానికి అ ధ్యక్షత వహించిన ఎమ్మెల్యే దివాకర్‌రావు మాట్లాడుతూ క్రీడా రంగాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తోం దన్నారు. క్రీడాకారులు శ్రద్ధ వహించి క్రీడల ఉన్నతికి పాటు పడాలని కోరారు. అన్ని రకాల క్రీడలకు అనువైన కోల్‌బెల్ట్ ప్రాంతం ఉన్నదని, ఇంకా మరిన్ని క్రీడలను నిర్వహించాలని సూచించారు. అనంతరం క్రీడలను ప్రో త్సహించి అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రేం రాజ్, సింగరేణి అధికారులను సన్మానించారు. ఈ సమావేశంలో ఎంపీపీ బేర సత్యనారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ సాగి వెం కటేశ్వర్‌రావు, వైస్ చైర్మన్ వంగ తిరుపతి, ఆర్టీసీ యూ నియన్ అధ్యక్షుడు బుజ్జన్న, శ్రీరాంపూర్ ఏరియా ఇన్ చార్జి జీఎం సత్యనారాయణ, పోటీల నిర్వహణ కమిటీ ఉ పాధ్యక్షుడు, సింగరేణి గుర్తింపు సంఘ నాయకులు కేతి రెడ్డి సురేందర్‌రెడ్డి, నాయకులు అన్నయ్య, సెపక్ తక్రా అసోసియేషన్ ఉపాధ్యక్షుడు నారాయణ రెడ్డి, కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, ఆశోక్, గోపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

» అట్టహాసంగా ప్రారంభమైన క్రీడలు

నస్పూర్ మండల కేంద్రంలోని నస్పూర్ కాలనీ మ నోరంజన్ సముదాయంలో తెలంగాణ స్థాయి నాల్గవ అంతర్ జిల్లాల సెపక్-తక్రా పోటీలు అట్టహాసంగా శని వారం ప్రారంభమయ్యాయి. జిల్లా సెపక్ తక్రా, తె లంగాణ సెపక్ తక్రా అసోసియేషన్ల ఆధ్వర్యంలో పోటీ లు జరుగుతున్నాయి. పోటీల నిర్వహణ కోసం సింగరేణి యాజమాన్యం సహకారం అందించడంతో అంతర్జాతీయ క్రీడకు నస్పూర్ కాలనీ వేదికైంది. మహిళలు, పు రుషులకు సంబంధించి 18 మ్యాచ్‌ల చొప్పున మ్యాచ్ లను సేవా భవన్ ఆవరణలో నాలుగు కోర్టులను ఏ ర్పాటు చేసి పోటీలను నిర్వహిస్తున్నారు.

ఆయా జట్లు మధ్య హోరాహోరీగా పోటీలు జరిగా యి. ఉమ్మడి జిల్లాలకు చెందిన 11 పురుషుల, మహిళల జట్లు పాల్గొన్నాయి. తొలి రోజున గ్రూప్ వారీగా లీగ్ మ్యాచ్‌లు నిరహించారు. ఆదిలాబాద్, మహబూబ్‌నగర్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్, హైదరాబాద్, రం గారెడ్డి, నల్గొండ, కామారెడ్డి, ఖమ్మం, వరంగల్ జిల్లాలకు చెందిన పురుష, మహిళ క్రీడాకారులు హాజరయ్యారు. ఉ దయం ఆదిలాబాద్- నిజామాబాద్ (పురుషుల), నిజా మాబాద్ 2-0 తేడాతో విజయం సాధించగా, ఆది లాబాద్- ఖమ్మం (మహిళ) జట్లలో ఖమ్మం 2-0 తేడాతో విజయం సాధించింది. అభిమానులు, క్రీడాకారులు ఆసక్తిగా తిలకించారు. ఆదివారం సెమీ ఫైనల్, సా యంత్రం ఫైనల్ మ్యాచ్ జరుగుతాయి. పోటీలను రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్ఆర్ ప్రేంరాజ్, నారాయణ రెడ్డి, ఉపాధ్యక్షుడు జగన్నాదం, హరిదాస్, జిల్లా కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి పర్యవేక్షించారు.

రిఫరీలుగా కె శ్రీకాంత్, వివేక్‌కుమార్, కపీల్ ఆనంద్, మల్లేష్, దయానంద్ వ్యవహరించారు. వివిధ జిల్లాల నుంచి పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు సేవా భవన్, మ నోరంజన్ సముదాయంలో వసతి, భోజన సౌకర్యాలను ఏర్పాటు చేశారు. మ్యాచ్‌లో ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్నాయని జిల్లా సెపక్-తక్రా అసోసియేషన్ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

కాలనీ నడిబొడ్డున పోటీలు జరుగుతున్నందున ఆయా మ్యాచ్‌లను తిలకించేందుకు చాలా మంది తరలి వచ్చారు.

రేపటి నుంచి జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు

చెన్నూర్, జనవరి 6: సోమవారం నుంచి మండలంలోని సుద్దాల గ్రామంలో జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలను నిర్వహిస్తున్నట్లు టీఆర్ఎస్ యూత్ నాయకులు కొటారి దేవేం దర్ తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనే జట్లు ఆదివారం రోజు రూ. 200 ఎంట్రీ ఫీజు చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. పూర్తి వివరాలకు 9640528146, 9912130800 సెల్ నంబర్లకు సంప్రదించాలని కోరారు.

పాఠశాలను సందర్శించిన రాష్ట్ర మానిటరింగ్ బృందం

శ్రీరాంపూర్, జనవరి 6: శ్రీరాంపూర్‌లోని సింగాపూర్ ప్రభుత్వ పాఠశాలను శనివారం రాష్ట్ర మానిటరింగ్ పరిశీలన బృందం హరిప్ర సాద్ ఆధ్వర్యంలో తనిఖీ చేసింది. ఈ సంద ర్భంగా సభ్యులు పాఠశాలలోని రికార్డులు, రిజి స్టర్లు, ప్రశ్నాపత్రాలు పరిశీలించారు. అనంత రం విద్యార్థులకు తెలుగు, గణితం, ఆంగ్లంలో పరీక్షలు నిర్వహించి విద్యార్థులకు పలు సూచ నలు చేశారు. కంప్యూటర్ ల్యాబ్, విద్యార్థులకు కంప్యూటర్‌పై అవగాహన తదితర విషయాలు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మహేశ్వ ర్, స్రవంతి, సత్యనారాయణ పాల్గొన్నారు.

మున్నూరు కాపు జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా సుధాకర్

శ్రీరాంపూర్, జనవరి 6: తెలంగాణ మున్నూరు కాపు అసోసియేషన్ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా శ్రీరాంపూర్‌కు చెం దిన బండారి సుధాకర్‌ను నియమిస్తూ శనివారం జేఏసీ రా ష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ కొండ దేవయ్య ఉత్తర్వులు జారీ చేశారు. శ్రీరాంపూర్‌లోని తాళ్లపల్లి ఎంపీటీసీగా ప్రజా సేవ చేస్తూ మున్నూరు కాపు కులస్థుల సంక్షేమానికి పాటు పడుతున్న బండారి సుధాకర్‌ను రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియ మించినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. తనపై నమ్మకంతో రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమించినందుకు రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

» రాష్ట్ర కార్యదర్శిగా శ్రీనివాస్

లక్సెట్టిపేట, జనవరి 6: మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యదర్శిగా మండలంలోని మోదెల గ్రామంకు చెందిన పాదం శ్రీనివాస్‌ను నియమించారు. శుక్రవారం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య చేతుల మీదుగా నియామకపత్రం అందుకున్నారు. పాదం శ్రీనివాస్ ప్రస్తుతం లక్సెట్టిపేట మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడిగా, మండల జ పరిషత్ ఉపాధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. పాదం శ్రీనివాస్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యనిర్వహణ అధ్యక్షులు బోరిగం రాజారాం, జిల్లా అధ్యక్షుడు శంకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

అమ్మవారిని దర్శించుకున్న అర్చకసమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు

బాసర, జనవరి 6 : బాసర సరస్వతి అమ్మవారిని శని వారం తెలంగాణ అర్చక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు గంగు ఉ పేంద్ర శర్మ దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఆయ నకు ఆలయ పండితులు సాదర స్వాగతం పలికారు. అమ్మ వారిని దర్శించుకుని ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు.

» జిల్లా అధ్యక్షుడిగా మదన్‌కుమార్

రాష్ట్ర అధ్యక్షులు గంగు ఉపేంద్ర శర్మ సమక్షంలో నిర్మల్, ఆదిలాబాద్ జిల్లా అర్చక సమైక్య కార్యవర్గం ఎన్నికైంది. అధ్యక్షుడిగా బాసర ఆలయ పండితుడు డి. మదన్‌కుమార్, ఉపాధ్యక్షుడిగా గణేష్ సవల్‌కర్, ప్రధాన కార్యదర్శిగా మురళీధర్ ఎన్నికయ్యారు. ఆయన వెంట ఆలయ పాలకవర్గ సభ్యుడు అచ్యుత్‌కుమార్, పండితులున్నారు.



నియామక పత్రాన్ని అందుకుంటున్న మదన్‌కుమార్

పుడమితల్లికి రంగవల్లుల శోభ


ద్వితీయ బహుమతి సాధించిన ముగ్గుతో విజేత సౌమ్య తులసి


తృతీయ బహుమతి సాధించిన ముగ్గుతో విజేత హేమలత


ముగ్గులు వేస్తున్న కళాశాల విద్యార్థినులు


ముగ్గుల పోటీల్లో పాల్గొనేందుకు పేర్లను నమోదు చేసుకుంటున్న యువతులు


యువతులు వేస్తున్న ముగ్గులను పరిశీలిస్తున్న హరిహర క్షేత్ర ఆలయ ధర్మకర్త అల్లోల వినోదమ్మ మురళీధర్ రెడ్డి


ముగ్గుల పోటీల్లో మహిళలు వేస్తున్న ముగ్గులను పరిశీలిస్తున్న ఆంధ్రజ్యోతి బీఎం సంపత్ రెడ్డి, ఎడిషన్ ఇన్‌చార్జి సంజీవ్ కుమార్

"ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ నిర్వహించిన టాటా జెమినీ టీ ముత్యాల ముగ్గుల పోటీలు... టేస్ట్ పార్ట్‌నర్ గోల్డ్ డ్రాప్, ఫ్యాషన్ పార్ట్‌నర్ డిగ్‌సెల్, హెల్త్ పార్ట్‌నర్ అమృతబిందు" ఆకట్టుకున్నాయి. శనివారం జరిగిన ఈ పోటీల్లో మహిళలు వేసిన ముగ్గులు సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబింబించాయి.

● మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని కార్మెల్ పాఠశాల, కళాశాల ముగ్గుల పోటీలకు వేదిక కాగా మహిళల నుంచి విశేష స్పందన లభించింది. పోటీల్లో 188 మంది పాల్గొనగా న్యాయనిర్ణేతలుగా కోంపల్లి లత, యశోద లక్ష్మి, పద్మావతి వ్యవహరించారు.

● నిర్మల్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో 156 మంది మహిళలు పాల్గొన్నారు. హరిహరక్షేత్రం ఆలయ ధర్మకర్తలు అల్లోల వినోదమ్మ మురళీధర్‌రెడ్డిలు ఈ ముగ్గుల పోటీలకు స్పాన్సర్లుగా వ్యవహరించారు. ముగ్గుల పోటీలను తిలకించేందుకు హరిహరక్షేత్ర ప్రాంగణానికి మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

» ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు
» భారీగా తరలివచ్చిన మహిళలు



మంచిర్యాలలో..




మొదటి విజేతకు బహుమతి ప్రదానం


టాటాజెమిని లోగో


ముగ్గులను పరిశీలిస్తున్న న్యాయనిర్ణేతలు


ద్వితీయ విజేతకు బహుమతి ప్రదానం


గోల్డ్‌డ్రాప్ లోగో


తృతీయ విజేతకు బహుమతి ప్రదానం


డిగ్‌సెల్ లోగో


నృత్యాలు చేస్తున్న పాఠశాల విద్యార్థులు


ముగ్గు వేస్తున్న మహిళ


బహుమతి ప్రదానం చేస్తున్న జెమిని బృందం



బహుమతి ప్రదానం చేస్తున్న ఆంధ్రజ్యోతి బృందం


ముగ్గుల పోటీకి హాజరైన మహిళలకు అరటిపండ్లు, సమోసాలు అందజేస్తున్న ఆంధ్రజ్యోతి సిబ్బంది

నిర్మల్‌లో..


ద్వితీయ బహుమతి సాధించిన ముగ్గును పరిశీలిస్తున్న న్యాయనిర్ణేతలు


కన్సోలేషన్ బహుమతులు అందిస్తున్న ఆలయ ధర్మకర్త



టాటా జెమిని టీ , గోల్డ్‌డ్రాప్, డిగ్‌సెల్, అమృత బిందు లోగోలు


ముగ్గులతో నిండిన హరిహరక్షేత్ర ప్రాంగణం


ముగ్గులకు మార్కులు వేస్తున్న న్యాయ నిర్ణేతలు


ఆంధ్రజ్యోతి బ్రాంచ్ మేనేజర్ సంపత్ రెడ్డిని సన్మానిస్తున్న కడెం , పెంబి విలేకరులు


. ఆంధ్రజ్యోతి ఎడిషన్ ఇన్‌చార్జి సంజీవ్ కుమార్‌ను సన్మానిస్తున్న దిలావర్‌పూర్, బాసర పాత్రికేయులు


నిర్మల్ స్టాఫ్ రిపోర్టర్ కొండూరి రవీందర్‌ను సన్మానిస్తున్న ఖానాపూర్, ఖానాపూర్ రూరల్ పాత్రికేయులు

విషయాధారిత వాదాన్ని ప్రతిపాదించినవారు?

నమూనా ప్రశ్నలు

1. ఉపాధ్యాయుడు తరగతి గదిలో ఉపయోగించాల్సిన పద్ధతులు, సాధనాలు, విషయ పరిజ్ఞానాన్ని తెలియజేస్తూ అది విద్యార్థుల్లో ఎలా నిర్దిష్ట లక్ష్యాలను సాధించేందుకు ఉపయోగపడ తాయో సూచించే పథకమే పాఠ్యపథకం...అని నిర్వచించింది?

1) ఎల్.బి.స్టాండ్ 2) బోసింగ్
3) బైనింగ్ అండ్ బైనింగ్ 4) స్టీవెన్‌సన్

సమాధానం: 2

వివరణ: ఒక పీరియడ్‌లో బోధించాలని నిర్ణయించిన దాన్ని పీరియడ్ పథకం లేదా పాఠ్య పథకమని అంటారు. ఇది ఉపాధ్యాయుడు తరగతి గదిలో బోధించాల్సిన విధానాన్ని తెలిపే ప్రక్రియ. ఇది ఉపాధ్యాయుని కార్యక్రమాలు, పాఠ్యాంశంపై ఉన్న అవగాహన తదితర అంశాలను తెలియజేస్తుంది. ఆవశ్యకత, లక్షణాలు తదితరాల ఆధారంగా పీరియడ్ పథకం లేదా పాఠ్యపథకానికి విద్యారంగ నిపుణులు వివిధ రకాలుగా నిర్వచించారు.

2. 'భారతదేశం-నదీ వ్యవస్థ'కు సంబంధించి బోధనలో భాగంగా ఉపాధ్యాయుడు... విద్యార్థులతో భారతదేశ మ్యాప్‌లో నదులను గుర్తించడాన్ని అభ్యసింపజేస్తున్నాడు. ఇది పీరియడ్ ప్రణాళికలోని ఎన్నో బోధన సోపానం?

1) 1 2) 2 3) 3 4) 4

సమాధానం: 4

వివరణ: సాంఘికశాస్త్ర బోధనకు సంబంధించి పీరియడ్ ప్రణాళికలో నాలుగు బోధన సోపానాలు న్నాయి. అవి...1.ఉపోద్ఘాతం(పలకరింపు, మైండ్ మ్యాపింగ్/పునశ్చరణ ప్రశ్నలు;పాఠ్యాంశ ప్రకటన); 2.పాఠ్యాంశాన్ని చదివి తెలియని పదాలు, భావనలను గుర్తించడం(గుర్తించడం, అవగాహన కలిగించడం, భావనల అవగాహన-చర్చ); 3.భావనల అవగాహన-చర్చ(మాట్లాడించడం, ప్రశ్నించడం, భావనలపై అవగాహన ప్రశ్నలు); 4.నైపుణ్యాల అభ్యసన(సమాచార నైపుణ్యాలు, పట నైపుణ్యాలు). దీనివల్ల పిల్లల్లో సమాచార నైపుణ్యాలపై సేకరణ, నమోదు, విశ్లేషణ, నిర్ధారణకు రావడం తదితర లక్షణాలు పెంపొందుతాయి.

3. మానవులను సామాజిక సమూహాలుగా ఐక్యపరిచే పవిత్ర విశ్వాసాలు, ఆచారాల వ్యవస్థే మతం...అని అన్నది?

1) డర్క్‌హోమ్ 2) జోసెఫ్ డి.నోవక్
3) పటేల్ కమిటీ 4) జాన్‌డ్యూయీ

సమాధానం: 1

వివరణ: శారీరక లక్షణాలు, తెలివితేటలు, వారసత్వ ప్రభావాలు తదితర అంశాలను భౌతికాంశాలుగా; మతం, కులం, సంస్కృతి, ఆర్థిక పరిస్థితులు, రాజకీయ పరిస్థితులు, సామాజిక వర్గాలు తదితర అంశాలను సాంఘిక అంశాలుగా చెప్పొచ్చు. ప్రస్తుతం సమాజ వికాసంలో సాంఘికాంశాలు కీలకపాత్ర పోషిస్తున్నాయి. ఈ క్రమంలో పాఠ్యప్రణాళిక, విద్యా లక్ష్యాలు, బోధన పద్ధతులు తదితరాలను సాంఘికాంశాలు శాసిస్తున్నాయి. ప్రస్తుతం సాంఘికశాస్త్ర అవగాహనకు వివిధ అంశాలు తోడ్పడుతున్నాయి. అవి...మతం, కులం, సామాజిక వర్గం, విజ్ఞానశాస్త్రం, రాజకీయ పరిస్థితులు, ఆర్థిక పరిస్థితులు. వీటిలో మతానికి డర్క్‌హోమ్ ఆలోచనాత్మక నిర్వచనం ఇచ్చాడు.

4. 'పిల్లలకు నిజాయితీని అలవరచడం విద్యాభ్యాసంలో తొలిమెట్టు' అని చెప్పినవారు?

1) జాన్ వి.స్పైఖేలిన్ 2) సెకండరీ విద్యా కమిషన్
3) జాన్‌రస్కిన్ 4) జేమ్స్ హెమ్మింగ్స్

సమాధానం: 3

వివరణ: సమాజంలో ఒక సభ్యుడిగా మనిషి సముపార్జించుకున్న విజ్ఞానం, విశ్వాసం, కళ, నీతి సూత్రాలు, న్యాయం, ఆచారాలు, ఇతర సామర్థ్యాలు, అలవాట్లను మొత్తంగా కలిపి సంస్కృతిగా చెప్పొచ్చు. సాంఘికశాస్త్ర అవగాహనలో వివిధ సాంస్కృతిక అంశాలు, పాత్ర పోషిస్తాయి. ఈ క్రమంలోనే పిల్లలకు నిజాయితీని అలవరచడం విద్యాభ్యాసంలో తొలిమెట్టు అని ప్రముఖ బ్రిటిష్ సామాజికవేత్త జాన్ రస్కిన్(1819-1900) పేర్కొన్నాడు.

5. సామూహిక కృత్యమైన 'క్విజ్' ద్వారా సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు విద్యార్థుల్లో పెంపొందించే అంశాలు?

1) విషయ పరిపుష్టి 2) పఠనాసక్తి
3) నైపుణ్యాభివృద్ధి 4) పైవన్నీ

సమాధానం: 4

వివరణ: సాంఘికశాస్త్రాలకు సమాజమే ఒక ప్రయోగశాల కాబట్టి పిల్లలు సమాజంలోని కుటుంబం, సామాజిక సంస్థలు, పాఠశాల ఉపాధ్యాయుడు, సమ వయస్కు బృందాలు, సహ విద్యార్థులు తదితరాల నుంచి ఎన్నో విషయాలు నేర్చుకుంటారు. అయితే ఆ విధంగా నేర్చుకునేందుకు ఉపాధ్యాయుడు అనువైన వాతావరణాన్ని ఏర్పరచాలి. క్విజ్; ఆల్బమ్/స్క్రాప్‌బుక్ తయారీ; స్టాంపులు, నాణేల సేకరణ; సాంఘికశాస్త్ర మేళాల నిర్వహణ; సామాజిక సేవా కార్యక్రమాలు; సాంఘికశాస్త్ర క్లబ్బులు తదితరాలను నిర్వహించాలి. ఈ

ఎస్‌జిటి సోషల్ మెథడ్స్

కార్యక్రమాల నిర్వహణలో ఉపాధ్యాయుడు బోధకుడి పాత్ర నుంచి సహకారి, సహ అభ్యాసకుడి పాత్రను పోషించాల్సి ఉంటుంది. సామూహిక కృత్యాల్లో క్విజ్ కీలకమైనది. దీనివల్ల విద్యార్థుల్లో విషయ పరిపుష్టి, పఠనాసక్తి, నైపుణ్యాభివృద్ధితో పాటు బృందాల మధ్య పోటీతత్వం పెంపొందించవచ్చు. విద్యార్థుల్లో దాగియున్న అంతర్గత శక్తి సామర్థ్యాలను వెలికితీయొచ్చు. అదే విధంగా అభ్యసనలో యాంత్రికతను దూరం చేయొచ్చు.

6. సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు ఇటీవల ఆంధ్రజ్యోతి పత్రికలో సింగరేణి బొగ్గు గనులకు సంబంధించి ప్రచురితమైన ఓ చిత్రాన్ని విద్యార్థులకు చూపిస్తూ...దానిపై ప్రశ్నలు అడిగాడు. విషయాధారిత ఉపగమంలో ఈ ప్రశ్నలు ఏ రకానికి సంబంధించినవి?

1) అనుమతి ప్రశ్నలు 2) వ్యాఖ్యాన ప్రశ్నలు
3) బదిలీ ప్రశ్నలు 4) పరికల్పన గురించి ప్రశ్నలు

సమాధానం: 1

వివరణ: విచారణాధారిత ఉపగమంలో ఉపాధ్యాయుడు కేవలం సౌకర్యకర్తగా ఉంటూ, విద్యార్థిలో రేకెత్తిన భావ సంచయనాన్ని, క్రమబద్ధ క్షేత్ర నియమాలతో అనుసంధానం తదితరాల ద్వారా సక్రమ అభ్యసన జరిగేందుకు కృషిచేస్తాడు. ప్రశ్నలు సొంత పరిశోధనకు గుండెకాయలాంటివి. ప్రశ్నలు సంప్రదాయ తరగతిలో ఒక భాగం. ప్రశ్నాపద్ధతులు విద్యార్థుల్లో నైపుణ్యాల పెంపుదలకు ఉపయోగకరంగా ఉండాలి. విషయాధారిత ఉపగమంలో నాలుగు రకాల ప్రశ్నలను పేర్కొన్నారు. అవి... 1. అనుమతి ప్రశ్నలు; 2. వ్యాఖ్యాన ప్రశ్నలు; 3. బదిలీ ప్రశ్నలు; 4. పరికల్పన గురించి ప్రశ్నలు. అందుబాటులో ఉన్న సమాచారం ఆధారంగా అనుమతి ప్రశ్నలుంటాయి. ఈ రకం ప్రశ్నల ద్వారా విద్యార్థులు తక్షణమే జ్ఞానార్జన చేస్తారు.

7. ఎరిక్సన్ మనోవైజ్ఞానిక భావాలపై ఆధారపడిన సాంఘిక జట్టుపనిలోని విధానం?

1) నివారణ పద్ధతి(Remidial Model)
2. అన్యోన్య లేదా మధ్యవర్తిత్వ పద్ధతి(Reciprocal or Mediatory Model)
3. అభివృద్ధి పద్ధతి(Development Model)
4. సాంఘిక లక్ష్య పద్ధతి(Social Goal Model)

సమాధానం: 3

వివరణ: వ్యక్తి సొంతంగా నిర్వహించిన సామాజిక పనికంటే సామూహికంగా లేదా జట్టుగా చేసిన పని ఫలితం ఎక్కువగా ఉంటుంది. జట్టుపని వల్ల నైపుణ్యాలు ఎక్కువగా అభివృద్ధి చెందుతాయి. సాంఘిక జట్టుపనిలో నాలుగు విధానాలున్నాయి. అవి.. 1) నివారణ పద్ధతి 2) అన్యోన్య లేదా మధ్యవర్తిత్వ పద్ధతి 3) అభివృద్ధి పద్ధతి 4) సాంఘిక లక్ష్య పద్ధతి. ఎరిక్సన్ మనోవైజ్ఞానిక భావాలపై అభివృద్ధి పద్ధతి ఆధారపడి ఉంటుంది. ఇది బృంద వైశిష్ట్యాలు, సంఘర్షణ సూత్రంపై నిర్దిష్టత కలిగి ఉంటుంది. బృందాలు పూర్తి స్వేచ్ఛ కలిగి, ఏకచ్ఛత్రాధిపత్యం కలిగి ఉంటాయి. బృందాల్లోనివారు ఆయా సంఘాల్లోని భావాలకు అనుగుణంగా ప్రవర్తిస్తారు. లక్ష్యాల సాధనకు అభివృద్ధి పథంలో పయనిస్తారు.

8. భారతదేశ జీవ నదులు అనే పాఠ్యాంశ బోధనలో భాగంగా ఉపాధ్యాయుడు ఓ వీడియో ఆధారంగా బోధిస్తున్నాడు. ఇది సాంఘిక శాస్త్ర బోధనావనరుల్లో ఏ రకమైన వనరు?

1) భౌతిక వనరు 2) లిఖిత/అలిఖిత వనరు
3) ద్వితీయ వనరు 4) ఏదీకాదు

సమాధానం: 2

వివరణ: సాంఘికశాస్త్ర బోధన వనరులను ప్రధానంగా రెండు రకాలు విభజించొచ్చు. అవి... 1. ప్రాథమిక వనరులు(Primary Sources), 2. ద్వితీయ వనరులు(Secondary Sources). ప్రాథమిక వనరుల్లో భౌతిక వనరులు, లిఖిత/అలిఖిత వనరులు ఉంటాయి. కట్టడాలు, దేవాలయాలు, మ్యూజియాలు, కళాకృతులు, పాత్రలు తదితరాలు భౌతిక వనరుల కిందకు వస్తాయి. డైరీలు, ఉపన్యాసాలు, మౌఖిక చరిత్రలు, ఆడియో, వీడియో రికార్డింగ్, జనాభా రికార్డులు, చాయాచిత్రాలు, పోస్టరులు తదితరాలను లిఖిత/అలిఖిత వనరులుగా చెప్పొచ్చు.

9. భారతదేశాన్ని సందర్శించిన మొదటి విదేశీ యాత్రికుడు మెగస్తనీస్ కాగా, మనదేశాన్ని సందర్శించిన తొలి చైనా యాత్రికుడు ఎవరు?

1) ఫాహియాన్ 2) హుయాన్‌త్సాంగ్
3) అల్‌బరూని 4) మార్కోపోలో

సమాధానం: 1

వివరణ: బౌద్ధమత గ్రంథాల్లో నిక్షిప్తమైయున్న భారతీయ సంప్రదాయాల గురించి తెలుసుకునేందుకు, వాస్తవ నిరూపణల కోసం ఫాహియాన్ క్రీ.శ.399లో గుప్తుల కాలంలో దేశంలో పర్యటించాడు. భారత్‌లోని తన అనుభవాలను, భారతీయ తత్వశాస్త్ర గొప్పతనాన్ని తన 'ప్రయాణ దర్శిని'లో రాశాడు. రెండో చంద్రగుప్త మౌర్యుని కాలంలో న్యాయం, ప్రజలపై రాజుల బాధ్యతలు తదితర అంశాలను క్షుణ్నంగా వివరించాడు. ఫాహియాన్ 'ప్రయాణ దర్శిని'ని బౌద్ధమత ఇతిహాసంగా కూడా చెప్పొచ్చు.

10. రాష్ట్రంలో 2012-17 మధ్యకాలంలో పప్పుధాన్యాల ఉత్పత్తి గురించి బోధించేందుకు ఉపాధ్యాయుడికి అనువుగా ఉండే గ్రాఫ్‌లు?

1) లైన్ గ్రాఫ్‌లు 2) బార్ గ్రాఫ్‌లు
3) సర్కిల్ గ్రాఫ్‌లు 4) చిత్రాల గ్రాఫ్‌లు

సమాధానం: 2

వివరణ: గణాంక పట్టికల వివరాలను విద్యార్థులకు వివరించడానికి గీతలు లేదా చుక్కల ద్వారా చూపే రేఖాచిత్రాలను గ్రాఫులంటారు. గ్రాఫుల్లో లైన్ గ్రాఫ్‌లు, బార్ గ్రాఫ్‌లు, సర్కిల్ గ్రాఫ్‌లు, చిత్రాల గ్రాఫ్‌లు, ప్లానల్ గ్రాఫ్‌లు ఉంటాయి. నిలువుగా లేదా అడ్డంగా పొడవైన స్తంభంలాంటి గీతల ద్వారా ఒక అంశంలో క్రమానుగత అభివృద్ధి లేదా మార్పులను బార్‌గ్రాఫ్‌ల ద్వారా చూపించవచ్చు.

11. విషయాధారిత వాదాన్ని ప్రతిపాదించినవారు?

1) రోజర్ శాంక్, అతని శిష్యబృందం
2) జాన్‌డ్యూయీ, అగస్టన్
3) యశ్‌పాల్ కమిటీ
4) సెకండరీ విద్యా కమిషన్

సమాధానం: 1

వివరణ: గత సమస్యల సాధన అనుభవం ద్వారా కొత్త సమస్యలను సాధించడం విషయాధారిత వాదం. ఇది కేవలం కంప్యూటర్ ఆధారిత సమస్యల సాధనకే కాకుండా, నిత్యజీవితంలో మనిషికి ఎదురయ్యే అన్ని రకాల సాధనకు ఉపయోగపడుతుంది. వ్యక్తిగతంగా గతంలో పొందిన అనుభవాల ఆధారంగా విషయాధారిత వాదం కొత్త సమస్యలను పరిష్కరిస్తుంది. ఈ వాదాన్ని 1980లో రోజర్‌శాంక్, ఆయన శిష్యబృందం ప్రతిపాదించారు.

- అశోకరాణి వడ్లమూరి, ప్రభుత్వ ఉపాధ్యాయిని.



సామాజిక, ఆర్థిక అభివృద్ధితో ప్రజల అలవాట్లు, ప్రాధాన్యాలు మారడం సహజం. ఆరోగ్యంపై శ్రద్ధ ఫలితంగా శుచికరమైన ఆహారం, పానీయాలకు ప్రాధాన్యం పెరుగుతోంది. అందువల్లనే మనందరం కలబందగా పిలిచే 'అలోవేరా' ఆరోగ్య, సౌందర్య పరిరక్షణ, ఇతర ఉత్పత్తులకు డిమాండ్ క్రమేణా పెరుగుతోంది. నాణ్యమైన, ఆరోగ్యకరమైన ఉత్పత్తులు అందుబాటులో ఉంటే అవసరమైతే అధిక ధరలు చెల్లించి అయినా ఉపయోగించడానికి నేటి వినియోగదారులు వెనుకాడటం లేదు.

కలబంద ప్రయోజనాలు

శరీరంలోని విష పదార్థాలను బయటకు పంపుతుంది, రోగనిరోధకశక్తిని వృద్ధి పరుస్తుంది. ఆల్కలైజింగ్ ప్రభావం వల్ల జీర్ణవ్యవస్థ వృద్ధి చెందుతుంది. అజీర్తి సమస్యను నివారిస్తుంది. మధుమేహాన్ని నియంత్రిస్తుంది. వడదెబ్బ, కాలిన గాయాలు పొడిచర్మం వల్ల సమస్యలను నివారిస్తుంది. నోటి సంబంధ వ్యాధులను నివారిస్తుంది. చర్మాన్ని ప్రకాశవంతం చేస్తుంది. పోషక విలువలను పెంచుతుంది. యాంటీ ఇన్‌ఫ్లమేటరీగా పనిచేస్తుంది. శరీర వృద్ధికి తోడ్పడుతుంది. అవసరమైన విటమిన్లను శరీరానికి అందిస్తుంది. క్యాన్సర్ రాకుండా నిరోధిస్తుంది. కాలేయాన్ని సమర్థంగా పనిచేయిస్తుంది.

అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉండటంతో అలోవేరా డ్రింక్‌ను ప్రతిరోజూ తీసుకుని ఆరోగ్యాన్ని వృద్ధి చేసుకోవచ్చు.

అలోవేరా డ్రింక్

స్వయం ఉపాధి

రెడీ టు డ్రింక్ / సర్వ్ జ్యూస్

సింథటిక్ శీతల పానీయాల్లో అధికశాతం పెస్టిసైడ్స్ ఉంటున్నాయని, అవి ఆరోగ్యానికి హానికరంగా మారుతున్నాయని అనేక స్వచ్ఛంద సేవా సంస్థలు ఆధారాలతో సహ నిరూపిస్తున్నాయి. దాంతో ప్రజల్లోనూ వాటిపై వ్యతిరేకత వస్తున్నది. అందువల్ల నాణ్యమైన ముడి పదార్థాలతో రుచికరమైన రెడీ టు డ్రింక్ / సర్వ్ కలబంద పానీయం మంచి ప్రత్యామ్నాయ శీతల పానీయం అవుతోంది.

తయారీ విధానం

నాణ్యమైన అలోవేరా జ్యూస్‌ను సేకరించాలి. ప్రత్యేక సాంకేతిక పరిజ్ఞానం అనుసరించి దానిని రెడీ టు సర్వ్ అలోవేరా జ్యూస్‌గా తయారు చేయవచ్చు. ప్యూర్ కలబంద జ్యూస్‌తోపాటు మామిడి, స్ట్రాబెర్రీ, లీచీ, దానిమ్మ, ఇతర పండ్ల ఫ్లేవర్స్‌ను కూడా చేర్చవచ్చు. సహజ ఆహార రంగులు, ప్రిజర్వేటివ్స్‌లతో రుచికరమైన, ఆరోగ్యకరమైన అలోవేరా జ్యూస్ తయారుచేయవచ్చు. ఒకసారి తాగడానికి వీలుగా 250 మి.లీ. పరిమాణంలో బాటిలింగ్ చేయడంతోపాటు, ఇంట్లో ఫ్రిజ్‌లో ఉంచుకొని తాగడానికి వీలుగా ఒక లీటరు బాటిల్స్ కూడా ప్యాకింగ్ చేసి మార్కెట్‌కు పంపవచ్చు.

అవసరమైన యంత్రపరికరాలు

సుగర్ సిరప్ తయారీ యంత్రం, మిక్సింగ్ ట్యాంక్, పాశ్చరైజర్, బాటిలింగ్ యంత్రం, వర్కింగ్ టేబుల్స్, ఎస్ఎస్ పాత్రలు మొదలైనవి.

ముడి పదార్థాలు

ఫుడ్ గ్రేడ్, ఆర్గానిక్ అలోవేరా జ్యూస్ (ఫైబర్ లేకుండా, పల్ప్‌పై బర్ కూడిన), నేచురల్ ఫ్రూట్ ఫ్లేవర్స్ కలర్స్, ప్రిజర్వేటివ్స్, బాటిల్స్, లేబుల్స్, కార్టూన్ బాక్సులు మొదలైనవి.

మార్కెట్ అవకాశాలు

నాణ్యమైన పద్ధతిలో తయారుచేసిన కలబంద జ్యూస్‌కు వినియోగదారుల ఆదరణ ఉంటుంది. పాన్‌షాపులు, కిరాణా, సూపర్ మార్కెట్ల ద్వారా వినియోగదారులకు అందుబాటులో ఉంచడం అవసరం. ఆన్‌లైన్ విధానంలో కూడా మార్కెటింగ్ చేసుకోవాల్సి ఉంటుంది. నాణ్యమైన నూతన ఆహార ఉత్పత్తుల తయారీ పరిశ్రమ పై ఆసక్తి ఉన్న యువతకు రెడీ టు డ్రింక్ / సర్వ్ అలోవేరా జ్యూస్ పరిశ్రమ మంచి స్వయంఉపాధి అవుతుంది.



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

పరిశ్రమ వ్యయం

ఉత్పత్తి సామర్థ్యం: వెయ్యి లీటర్లు / రోజుకు
పరిశ్రమ వ్యయం: రూ.35 లక్షలు

SSC CGL TIER-II *MODEL PAPER*

(నిన్నటి స్టడీ తరువాయి)

ENGLISH LANGUAGE AND COMPREHENSION

Directions (41-60): A sentence has been given in Active/Passive Voice. Out of the four alternatives suggested below, select the one which best expresses the same sentence in Passive/Active Voice.

41. India is evolving a new plan to control her population.
(A) A new plan is evolved by India to control her population.
(B) A new plan has been evolved by India to control her population.
(C) A new plan was being evolved to control her population by India.
(D) A new plan is being evolved by India to control her population.

42. We found the lock broken last night.
(A) The lock was found by us breaking last night.
(B) The lock was found broken last night.
(C) The lock was broken by us last night.
(D) The broken lock we found last night.

43. They should shoot the traitor dead.
(A) The traitor should be shot at by them.
(B) The traitor should be shot them.
(C) The traitor should be shot dead .
(D) The traitor is shot by them.

44. Who inaugurated the fair?
(A) The fair was inaugurated by whom?
(B) The fair is inaugurated by who ?
(C) By whom was the fair inaugurated?
(D) By who was the fair inaugurated?

45. When he left school, the textbooks were put aside by him and were never reopened.
(A) After he left school, he put aside his textbooks and they were never reopened
(B) He put aside his textbooks when he left school and never reopened them.
(C) He put aside his textbooks when he left school and were never reopened by him.
(D) He put aside his textbooks as he left school and never reopened.

46. A selfish person foists all his problems on unfortunate friend.
(A) All the problems are foisted by a person on his unfortunate friend.
(B) Foisted on his unfortunate friend the problems of a selfish person.
(C) All his problems are foisted unfortunate friend by a selfish.
(D) All the problems are foisted unfortunate friend by a selfish.

47. End the war now!
(A) Now must the war be ended.
(B) The war must be ended now.
(C) You must end the war now.
(D) Must the war be ended now.

48. I was constantly being asked for money.
(A) I was constantly asking for money.
(B) They constantly asked for money.
(C) I constantly asked them for money.
(D) They were constantly asking for money.

49. How much a month are you paid?
(A) How much a month do you pay.
(B) In a month how much do you pay.
(C) How much a month do they pay you.
(D) How much a month do you pay them.

50. Someone saw him stealing.
(A) He was seen stealing by someone.
(B) He was seen stealing.
(C) He was seen by one when he is stealing.
(D) He is seen by someone stealing

51. This unexpected news made me numb.
(A) I was made numb by the unexpected news.
(B) I am made numb by the unexpected news.
(C) I have made numb by the unexpected news.
(D) I had been made numb by the unexpected news.

52. The students are rehearsing the play.
(A) The play is being rehearsed by the students.
(B) The play was being rehearsed by the students.
(C) The play is rehearsed by the students.
(D)The play is been rehearsed by the students.

53. The agent had disclosed the secret before it was evening.
(A) The secret was disclosed by the agent before it was evening.
(B) The secret had disclosed by the agent before it had been evening.
(C) The secret had been disclosed by the agent before it was evening.
(D) The secret was disclosed by the agent before it had been evening.

54. Surely the lost child must have been found by now.
(A) Surely must have found the lost child by now.
(B) Surely some one must have found the lost child by now.
(C) Surely now must have found the lost child.
(D) Now must have found the lost child surely.

55. Why did he deprive you of the membership?
(A) Why you were deprived of the membership
(B) Why were you deprived of his membership by him
(C) Why was he deprived of his membership
(D)Why were you deprived of the membership by him.

56. The news has been brought to us by him.
(A) He brought us the news.
(B) He has brought us the news.
(C) He was brought the news to us.
(D) We brought the news to him.

57. The people couldn't move me to the hospital and the doctor operated on me at home.
(A) I couldn't be moved to the hospital and was operated on at home.
(B) I couldn't be moved to the hospital and I had to be operated on at home.
(C) I couldn't be moved to the hospital and I was operated on at home by the doctor.
(D) I couldn't be moved to the hospital by the people and operated on at home.

58. Not a word was spoken by the criminal in self-defence.
(A) The criminal spoke not a word in self-defence
(B) The criminal in self-defence spoke no word.
(C)The criminal did not speak a word in selfdefence.
(D)The criminal spoke in self-defence not a word.

59. They have made a film based on this novel.
(A) A film was based on this novel and made.
(B) A film have been made based on this novel. (C) A film, based on this novel, has been made.
(D) A film has been based and made on this novel.

60. They must keep their word.
(A) Word must kept.
(B) Word must be kept.
(C) Word must keep.
(D) Word must be kept by one.

Directions (61-85): It the following passage, some of the words have been left out. First read the passage over and try to understand what it

Cloze test 1

India and 25 other countries agreed to the Copenhagen Accord even as other developing countries accepted it as an irreversible decision later. The Accord came out of....(61).... bargaining lasting almost 20 hours among....(62)... .of governments of some of then most....(63)... countries of the world. At....(64)....of the day on Saturday, India....(65)....to have given ground on some....(66)....but blocked intrusion on other red lines. It had become....(67)....within the first week of the ....(68)....that the best even the four emerging and. . . . (69) . . . . economies of the developing world were going to do was to defend the....(70)...economic resource sharing regimes.

61. (A) difficult	(B) hard
(C) easy	(D) early
62. (A) rulers	(B) kings
(C) heads	(D) chiefs
63. (A) influential	(B) corrupted
(C) useless	(D) beautiful
64. (A) middle	(B) evening
(C) night	(D) end
65. (A) proved	(B) appeared
(C) viewed	(D) cleared
66. (A) materials	(B) thoughts
(C) issues	(D) discussions
67. (A) evident	(B) ambiguous
(C) vague	(D) indecisive
68. (A) accord	(B) talks
(C) issues	(D) thoughts
69. (A) economic	(B) political
(C) powerful	(D) praiseworthy
70. (A) expected	(B) existing
(C) resultant	(D) consequential

Cloze test 2

The inevitable effect of mechanical production is uniformity, and although uniformity may lead to monotony, it need not lack beauty. In fact, modern improvement in popular....(71)....is mainly the result of better design ....(72).... standardised, goods; and the average ....(73)....is buying better designed goods, because those goods are....(74)...., because the problem of taste has been . .. .(75). .. .for him. Good taste is not always....(76)....and most people manage to get,...(77)....without it. It is fortunate, therefore, that so many of the....(78)....of life are now chosen for us by....(79).... Even among luxuries, the margin for....(80)....taste is constantly being reduced.

71. (A) craft	(B) technology
(C) ideas	(D) taste
72. (A) on	(B) of
(C) in	(D) for
73. (A) shopper	(B) client
(C) man	(D) businessmen
74. (A) gaudy	(B) accessible
(C) reliable	(D) durable
75. (A) tackled	(B) simplified
(C) resolved	(D) solved
76. (A) genuine	(B) laboured
(C) impulsive	(D) inborn
77. (A) ahead	(B) along
(C) through	(D) around
78. (A) amenities	(B) comforts
(C) luxuries	(D) necessities
79 (A) connoisseurs	(B) artists
(C) experts	(D) scientists
80. (A) local	(B) particular
(C) impersonal	(D) personal

Cloze test 3

One of the major causes of the fai lure of...(81)....countries on the economic front isther....(82)....to evolve a judicious mixture of....(83)....substitution and export promotion. Today, Bambia ....(84)....on imports after its independence 20 years ....(85)....

81. (A) advanced	(B) advancing
(C) developed	(D) developing
82. (A) handicap	(B) disadvantage
(C) inability	(D) incapacity
83. (A) import	(B) export
(C)scientific	(D) invention
84. (A) banked	(B) traded
(C) carried	(D) expected
85. (A) since	(B) ago
(C) earlier	(D) back

KEY

		53. C	60. B	67. A	74. C	81. D
41. D	47. B	54. B	61. A	68. B	75. A	82. C
42. B	48. D	55. D	62. C	69. C	76. D	83. A
43. C	49. C	56. B	63. A	70. B	77. B	84. C
44. C	50. A	57. C	64. D	71. B	78. C	85. B
45. B	51. A	58. A	65. B	72. B	79. C	
46. A	52. A	59. C	66. C	73. A	80. D	

పై ప్రశ్నపత్రాన్ని 'నంద్యాల అకాడమి' నిపుణుల బృందం రూపొందించింది.

(మిగతా రేపటి స్టడీలో)



అడ్మిషన్స్

జెఎన్‌టీయు అనంతపురం

జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ(జెన్‌టియు) అనంతపురం 2017-18 సంవత్సరానికి పిహెచ్‌డి ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.
- పిహెచ్‌డి, ఎంఫిల్, ఎంఎస్(రీసెర్చ్)

విభాగాలు: ఇంజనీరింగ్, సైన్సెస్, మేనేజ్‌మెంట్, హ్యూమానిటీస్
అర్హత: సంబంధిత సబ్జెక్టుల్లో కనీసం 55 శాతం మార్కులతో పీజీ ఉత్తీర్ణత.
ఎంపిక: ప్రవేశ పరీక్ష ద్వారా. యుజిసి/సిఎస్ఐఆర్/జెఆర్ఎఫ్/నెట్/స్లెట్/గేట్/జీప్యాట్/ఎంఫిల్ ఉన్నవారికి ప్రవేశ పరీక్ష నుంచి మినహాయింపు ఇస్తారు.
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
చివరి తేదీ: 2018 ఫిబ్రవరి 1
వెబ్‌సైట్: http://jntua.ac.in/

స్కాలర్‌షిప్స్

న్యూఢిల్లీలోని సెంటర్ ఫర్ కల్చరల్ రీసోర్సెస్ & ట్రైనింగ్ స్కాలర్‌షిప్స్ కోసం దరఖాస్తులు కోరుతోంది.
కల్చరల్ టాలెంట్ సెర్చ్ స్కాలర్‌షిప్ స్కీమ్-2018
స్కాలర్‌షిప్స్ సంఖ్య: 650
జనరల్ స్కాలర్‌షిప్స్: 375, ట్రెడిషనల్ ఆర్టిస్ట్ ఫ్యామిలీస్: 125, ట్రైబల్ కల్చర్/ ఎస్టీ స్టూడెంట్స్: 100, డిఫరెంట్లీ ఏబుల్డ్: 20, క్రియేటివ్ రైటింగ్/లిటరసీ ఆర్ట్స్: 30
స్కాలర్‌షిప్: సంవత్సరానికి రూ.3,600. ప్రత్యేక శిక్షణ ట్యూషన్ ఫీజుల కింద సంవత్సరానికి రూ.9,000 రీయింబర్స్ చేసుకోవచ్చు. **విభాగాలు:** మ్యూజిక్, డాన్స్, డ్రామా, పెయింటింగ్, స్కల్ప్చర్, క్రాఫ్ట్స్, లిటరరీ ఆర్ట్స్.
దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్. **చివరి తేదీ:** 2018 జనవరి 31
ఉచిత దరఖాస్తు ఫారం, ఇతర వివరాలకు: CCRT Regional Centre, Opp CII, New Google Office, Madhapur to Kondapur Main Road, Madhapur, Hyderabad - 500084. **చిరునామా:** Centre For Cultural Resources And Training, Plot No. 15 A, Sector - 7, Dwarka, New Delhi - 110075
వెబ్‌సైట్: www.ccrtindia.gov.in

విధుల్లో నిర్లక్ష్యంపై కలెక్టర్‌కు ఫిర్యాదు

కోటపల్లి, జనవరి 6: కోటపల్లి ఎస్టీ బాలుర వసతి గృహం వార్డెన్ జ్ఞానానందం కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల ప్రత్యేక అధికారి హరితలు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారంటూ శనివారం తెలంగాణ బీసీ విద్యార్థి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి పాతర్ల నాగరాజు తెలిపారు. ఎస్టీ బాలుర వసతి గృహం వార్డెన్ స్థానికంగా ఉండక రాకపోకలు సాగిస్తూ చుట్టపు చూపుగా వచ్చి వెళ్తున్నారని విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. అలాగే కేజీబీవీ అధికారి విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ మెనూ అమలు చేయడం లేదన్నారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి విద్యార్థులకు న్యాయం చేయా లని ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.

అవీ ఇవీ..

బీమా చెక్కుల పంపిణీ

చెన్నూర్, జనవరి 6: వాతావరణ ఆధారిత పంటల క్రింద భీమా చేయించుకున్న రైతులకు ఇన్సూరెన్సు చెక్కులను అందజేసినట్లు వ్యవసాయశాఖ అధికారి ప్రేంకుమార్ తెలిపారు. శనివారం వ్యవ



బీమా చెక్కులతో రైతులు

సాయశాఖ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమములో 101 మంది రైతులకు ఇన్సూరెన్సు చెక్కులను అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు. 2016-2017 వ సంవత్సరంలో మండలంలోని అస్నాద గ్రామానికి చెందిన 101 మంది రైతులు వాతావరణ ఆధారిత పంటలు సాగు చేయగా ఎకరాకు రూ. 1200 ప్రీమియం చెల్లించారని ఆయన పేర్కొన్నారు. వారికి ఎకరాకు రూ. 2280 క్లైయిమ్ లభించదన్నారు. రైతులు పంటలకు ఇన్సూరెన్సు చేయించుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

టీడీపీకి రాజీనామా

నెన్నెల, జనవరి 6: తెలుగుదేశం పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షుడు బోర్లకుంట్ల సురేందర్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు తెలిపారు. పార్టీ అధిష్ఠానానికి శనివారం రాజీనామా పత్రాన్ని అందజేసినట్లు చెప్పారు. ఏ పార్టీలో చేరబోయేది త్వరలో ప్రకటిస్తానని ఆయన చెప్పారు.

రైతు జేఏసీ గ్రామ కమిటీ ఎన్నిక

భీమారం, జనవరి 6: భీమారం గ్రామానికి నూతనంగా రైతు జేఏసీ కమిటీని ఎన్నుకున్నట్లు జిల్లా రైతు జేఏసీ చైర్మన్ కొమ్ము అశోక్ యాదవ్ తెలిపారు. గ్రామ కమిటీ అద్యక్షులుగా బానోతు మధూకర్, గౌరవ అద్యక్షులు ఎడ్ల నారాయణ, సలహాదారులుగా పోటు మురళీధర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా నారాయణ, కోశాధికారిగా అనపర్తి రవీందర్‌లను ఎన్నుకున్నట్లు అశోక్ యాదవ్ తెలిపారు. సందర్భంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ గ్రామంలోని రైతు సమస్యలపై పోరాడుతామన్నారు. తమపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన జిల్లా చైర్మన్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీమారం మండల జేఏసీ చైర్మన్ ప్రకాష్‌రెడ్డి, యూత్ చైర్మన్ నాగ భూషన్, ప్రధాన కార్యదర్శి సురేష్, పెండ్యాల మధూకర్, శ్రీరాములు, కిషన్, తదితరులు పాల్గొన్నారు.

నిరుపయోగంగా జనరేటర్లు

» వినియోగించకుండానే తుప్పు పడుతున్న వైనం

భీమిని, జనవరి 6 : విపత్తు నివారణ నిధులతో 2011 సంవత్సరంలో జిల్లాలోని అన్నీ తహసీల్దార్ కార్యాలయాలకు జనరేటర్లను పంపిణీ చేశారు. ఒక్కో జనరేటర్‌కు రూ. లక్షలకు పైగా నిధులతో కొనుగోలు చేసి తహసీల్దార్ కార్యాలయాలకు అందజేశారు. 2011 నుంచి నేటి వరకు నియోజకవర్గంలోని ఏ ఒక్క కార్యాలయంలో వినియోగంలో లేకపోవడం చాలా విడ్డురంగా ఉంది. ప్రభుత్వ పరిపాలన వ్యవస్థలో ఏమైనా మార్పులు చేయాలని ముందుకు వచ్చినా క్షేత్రస్థాయిలో మాత్రం అధికారులు విఫలం అవుతున్నారు. ప్రభుత్వ కార్యాలయాల పక్కన దిష్టిబొమ్మల్లా దర్శనమిస్తున్నాయి. జిల్లా కలెక్టర్ మొదలు కొని రెవెన్యూ శాఖ అన్నతాధికారులు నెలనెల నిర్వహించే శాఖపరమైన వీడియోకాన్ఫరెన్స్‌లకు విద్యుత్ అంతరాయం కల్గకఛుండా కార్యాలయంలో ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో విద్యుత్ సరఫరాను అందించాలనే లక్ష్యంతో జనరేటర్‌లను అందించినా అధికారుల నిర్లక్ష్యం వల్ల అవి తుప్పు పట్టుతున్నాయి. జనరేటర్ నిర్వహణ బాధ్యతను అప్పటి ప్రభుత్వం పంపిణీ కార్యక్రమాలను ఓ ప్రయివేటు సంస్థ అందజేసి చేతులు దులుపుకొంది. దీంతో వాటి నిర్వహణ, సాంకేతిక పరిజ్ఞానం లేకపోవడంతో సిబ్బంది దానివైపు కన్నెత్తి చూడటం లేదుదీంతో అవి నిరుపయోగంగా మారాయి. అధికారులు స్పందించి జనరేటర్‌లను వినియోగంలోనికి తీసుకరావాలని మండల ప్రజలు కోరుతున్నారు.



భీమిని తహసీల్దార్ కార్యాలయంలో వృథాగా జనరేటర్

అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలి

» సీఐటీయూ జిల్లా నాయకుడు దాగం రాజారాం

తాండూర్, జనవరి 6: ఐసిడిఎస్‌ను నిర్వీర్యం చేసే నిర్ణయాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెనక్కి తీసుకొని అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా నాయకులు దాగం రాజారాం డిమాండ్ చేశారు. తమ డిమాండ్స్ నెరవేర్చుకునేందుకు ఈ నెల 17న చేపట్టబోయే అంగన్‌వాడీల దేశవ్యాప్త సమ్మె నోటీసును అంగన్‌వాడీలు శనివారం తహశీల్దార్ రామచంద్రయ్యకు అందజేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీలకు ఉద్యోగ భద్రత



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న అంగన్‌వాడీలు

లేకుండా చేస్తూ జీఓ 14ను తీసుకురావడం సిగ్గు చేటన్నారు. గర్భిణులు, బాలింతలు, 0-6సంవత్సరాల పిల్లలు, పేద ప్రజలకు సేవలందించడంలో కీలకపాత్ర పోషిస్తున్న అంగన్‌వాడీల పట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్య ధోరణిని అవలంభించడం సిగ్గు చేటన్నారు. ఐసిడిఎస్‌కు సంబంధంలేని అనేక పనులను అంగన్‌వాడీలతో చేయిస్తున్నారన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీల పేరుతో అధికారులు, రాజకీయ నాయకులు అంగన్‌వాడీలను వేధిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐసిడిఎస్‌పై ప్రభుత్వాల విధానాలకు నిరసనగా తెలంగాణ అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ ఈ నెల 17న దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చిందన్నారు. సమ్మెలో అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు లీలారాణి, విజయలక్ష్మి, రాజేశ్వరి, సుజాత, శారద, సిఐటియు నాయకులు శంకర్, తదితరులు పాల్గొన్నారు.

ట్రిపుల్ తలాక్ బిల్లుకు మద్దతు ప్రకటించాలి

తాండూర్, జనవరి 6 : మైనార్టీ మహిళల మేలుకోరే ట్రిపుల్‌తలాక్ బిల్లుకు కాంగ్రెస్ సభ్యులు మద్దతు ప్రకటించాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు పుల్గం తిరుపతి డిమాండ్ చేశారు. బిల్లును వ్యతిరేకస్తున్న కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మను శనివారం తాండూర్ మండల కేంద్రంలో బీజేపీ నాయకులు దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ తన ఉనికిని కాపాడుకునేందుకు కుటిల రాజకీయాలకు పాల్పడుతోందన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చిలువేరు శేషగిరి, నాయకులు తుకారాం, రాజేందర్,



కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీజేపీ నాయకులు

మహీదర్‌గౌడ్, అశోక్, రాజశేఖర్, రాజేశం, శ్రీనివాస్, సురేష్, మైనార్టీ మహిళలు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ మీట్‌కు అస్నాద పీఈటీ...

చెన్నూర్, జనవరి 6: రాష్ట్ర స్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ మీట్‌కు అస్నాద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పీఈటీ గాజుల శ్రీనివాస్ ఎంపికయ్యాడు. ఈ నెల 4, 5 తేదీల్లో రామక్రిష్ణపూర్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీల్లో హైజంప్‌లో ప్రథమ స్థానం, లాంగ్ జంప్‌లో ద్వితీయ స్థానంలో అస్నాద విద్యార్థులు నిలిచినందకుగానూ శ్రీనివాస్‌ను రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ మీట్‌కు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో పీఈటీ శ్రీనివాస్‌ను ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు అభినందించారు.

‘వైద్య,ఆరోగ్య, ఉద్యోగులంతా ఏకం కావాలి’

మందమర్రి, జనవరి 6: మంచిర్యాల జిల్లాలోని ప్రభుత్వ వైద్య శాలలో పని చేస్తున్నటువంటి వైద్య, ఆరోగ్య ఉద్యోగులు ఏకం కావాలని సమస్యల సాధన కోసం సమరశీల పోరాటాలు చేయాలని ఆ సంఘం జిల్లా అద్యక్షులు అల్లాడి శ్రీనివాస్ తెలిపారు. శనివారం మందమర్రిలో నిర్వహించిన వైద్య, ఉద్యోగుల సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ అందరు సంఘటితంగా ఉంటేనే హక్కులు సాధ్యమన్నారు. జిల్లాలోని చాలా సంవత్సరాలుగా బకాయిలు ఉన్న ఉపకేంద్ర



నూతన కమిటీని ప్రకటిస్తున్న వైద్య ఆరోగ్య, ఉద్యోగుల సంఘం నాయకులు

డబ్బులను వెంటనే చెల్లించాలన్నారు. ఈ సంద ర్భంగా మందమర్రి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పని చేస్తున్నటువంటి 22 మందికి సంఘం సభ్యత్వాన్ని అందజేశారు. అనంతరం జిల్లా కమిటీని కూడా ఎన్నుకున్నారు. మహిళా విభాగం అధ్యక్షురాలు పద్మావతి, ఉపాధ్యక్షురాలుగా బీ సంధ్యారాణి, కార్యదర్శిగా జే జ్యోతి, సంయుక్త కార్యదర్శిగా సైదులు, కోశాధికారిగా ఎం సరిత, అదే విధంగా జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఏ సతీష్‌లను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా సహ అధ్యక్షురాలు రాజశ్రీ ప్రచార కార్యదర్శి ఎం రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు మమేశ్వర్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శి సుశీల పాల్గొన్నారు.

కడుపునొప్పి భరించలేక యువతి ఆత్మహత్య

కాసిపేట, జనవరి 6: మండలంలోని గురువాపూర్‌కు చెందిన యువతి గేడం పద్మ (30) కడుపునొప్పి భరించలేక శుక్రవారం రాత్రి క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. కాసిపేట ఎస్సై సతీష్, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గతకొంత కాలంగా పద్మ తీవ్ర కడుపునొప్పితో బాధపడుతుంది. శుక్రవారం సాయంత్రం కడుపునొప్పి తీవ్రతరం కావడంతో రాత్రి ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించింది. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే మంచిర్యాల ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శనివారం మృతి చెందింది. మృతురాలికి 18నెలల కూతురు ఉంది. తల్లి కోసం ఆమె ఏడుపులు పలువురిని కంటతడి పెట్టించింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నామని ఎస్సై సతీష్ తెలిపారు.

● పురుగుల మందు తాగి మహిళ...

కోటపల్లి: మండలంలోని దేవులవాడ గ్రామానికి చెందిన శెగ్గెం వెంకటమ్మ (31) అనే మహిళ శనివారం పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి కుటుంబీకులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం ఇంట్లో ఎలాంటి గొడవలు లేవని, వెంకటమ్మ భలవన్మరణానికి ఎందుకు పాల్పడిందో తమకు తెలియదని పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాగా ఆమె మృతిపై పలు అనుమానాలు వ్యక్తమవుతుండగా కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ నాగేశ్వర్‌రావు తెలిపారు. మృతురాలికి భర్తతో పాటు ఇద్దరి కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణాల పరిశీలన

కోటపల్లి , జనవరి 6: మండలంలోని రొయ్యలపల్లి, ఏదులబందం గ్రామాల్లో నిర్మాణంఅవుతున్న మరుగుదొడ్లను శనివారం ఎంపీడీఓ రవీంద్రనాథ్ పరిశీలించారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా నిర్మాణాలను వేగిరం చేయాలని కోరారు. ప్రతి మరుగుదొడ్డి నిర్మాణానికి ప్రభుత్వం రూ. 12వేలు అందిస్తుందని తెలిపారు. మరుగుదొడ్ల వల్లే కలిగే ప్రయోజనాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ వెంకటేశ్వర్, ఈసీ నాగేందర్, పంచాయతీ కార్యదర్శి రూపాదేవి, తదితరులు పాల్గొన్నారు.

కోల్‌బెల్ట్

'అధికారుల నిర్లక్ష్యంతోనే గ్యాస్ లీక్'

గోదావరిఖని, జనవరి 6: ఆర్‌జీ-1 జీడీకే వన్ ఇంక్లైన్‌లో అధికారుల నిర్లక్ష్యంతోనే గ్యాస్ లీక్ అయ్యిందని హెచ్‌ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ ఆరోపించారు. శనివారం ఆయన 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ పంప్ ఆపరేటర్ గుర్తించకపోతే 170మంది కార్మికుల ప్రాణాలు ప్రమాదంలో పడేవన్నారు. సింగరేణిలో రక్షణ కొరవడిందని, యాజమాన్యం కనీసం రక్షణ త్రైపాక్షిక సమావేశాలు కూడా నిర్వహించడం లేదన్నారు. అధికారులు ఎవరూ గనుల్లోకి దిగడం లేదని, గనిలోని పరిస్థితులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. అధికారు లు రాజకీయాలు చేయడం తప్ప రక్షణపై చిత్తశుద్ధి లేదన్నారు.

ముఖ్యమంత్రి వాగ్దానాలు నెరవేర్చాలి

» ఏఐటీయూసీ ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళనలు » ఏఐటీయూసీ అధ్యక్షుడు గట్టయ్య

గోదావరిఖని, జనవరి 6: ముఖ్యమంత్రి కేసీఆర్ సింగరేణి గుర్తింపు ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని ఏఐటీయూసీ అధ్యక్షుడు వై గట్టయ్య డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికలు జరిగి మూడు నెలలు గడిచినప్పటికీ ఒక్క హామీకూడా నెరవేర్చలేదని, గుర్తింపు సంఘంగా కూడా నోరుమెదపడం లేదని ఆయన విమర్శించారు. హామీలు నెరవేర్చే వరకు దశలవారీగా ఆందోళనలు చేపడుతామన్నారు. దీనిలో భాగంగా ఈ నెల 11న అన్ని గనులు, డిపార్ట్‌మెంట్ల ఎదుట ధర్నా చేపడుతామని, 17న సింగరేణి వ్యాప్తంగా అన్ని జీఎం కార్యాలయాల ఎదుట ధర్నా, జీఎంలకు వినతి పత్రాలు అందజేస్తామని పేర్కొన్నారు. ఈవిషయంపై కొత్తగూడెంలో గురువారం జరిగిన రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో తీర్మానం చేసినట్టు గట్టయ్య చెప్పారు.

సమస్యలు పేరుకుపోవడం వల్ల కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. గుర్తింపు సర్టిఫికెట్ రాలేదనే సాకుతో టీబీజీకేఎస్ నాయకులు ముఖం చాటేస్తున్నారని గట్టయ్య ఆక్షేపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం గానీ, యాజమాన్యం గానీ స్పందించి సింగరేణిలో కారుణ్య నియామకాలు చేపట్టాలని, కొత్త బావులు ఏర్పాటు చేయాలని, అన్ని గనులు, డిపార్ట్‌మెంట్లలో ఖాళీలను భర్తీ చేయాలని, క్యాడర్ స్కీమ్ అమలు చేయాలని, రిపేర్లు ఉన్న కార్మికులకు కోరుకున్న పేరు కొనసాగేలా తగిన చర్యలు చేపట్టాలని గట్టయ్య డిమాండ్ చేశారు. లేని పక్షంలో సింగరేణి వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

విలేకరుల సమావేశంలో నాయకులు మడ్డి ఎల్లయ్య, రాజరత్నం, జాకబ్, ప్రభుదాస్, గండి ప్రసాద్, రంగు శ్రీను, వెంకటరెడ్డి, పరమాత్మ, కనుకయ్య, మల్లేష్, రవీందర్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లడుతున్న గట్టయ్య

ఎస్టీపీపీలో 10 మెగావాట్ల సోలార్ ప్లాంట్

» దేశంలో సింగరేణి థర్మల్ విధ్యుత్ కేంద్రాన్ని నంబర్ 1గా నిలపాలి » విద్యుత్ అధికారుల సమీక్షా సమావేశంలో సీఎండీ ఎన్ శ్రీధర్



విద్యుత్ అధికారులతో శనివారం సమావేశమైన సింగరేణి సీఎండీ శ్రీధర్

ఆంధ్రజ్యోతి, మంచిర్యాల జనవరి 6: మంచిర్యాల జిల్లాలోని 1200 మెగావాట్ల ఎస్టీపీపీలో 10 మెగావాట్ల సోలార్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని సింగరేణి సీఎండీ ఎన్ శ్రీధర్ విద్యుత్ అధికారులను ఆదేశించారు. సంస్థను దేశంలో నంబర్ 1గా నిలపాలని ఈ సందర్భంగా అధికారులతో అన్నారు. శనివారం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో ఏర్పాటు చేసిన థర్మల్ విద్యుత్ కేంద్రం అధికారులతో శ్రీధర్ సమీక్షించారు. డిసెంబరు నెలలో ఎస్టీపీపీ యూనిట్ - 1 వంద శాతం పీఎల్‌ఎఫ్, యూనిట్ - 2, 99 శాతం పీఎల్‌ఎఫ్ సాధించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేస్తూ అధికారులను అభినందించారు.

దేశంలోని అత్యుత్తమ 25 ప్లాంట్ల జాబితాలో సింగరేణి నాలుగో స్థానం సాధించగలిగిందని, దీనిని మొదటి స్థానానికి తీసుకెళ్లాలన్నారు. ప్లాంట్ ప్రారంభమైన నాటి నుంచి తెలంగాణ రాష్ట్రానికి 10,658 మిలియన్ యూనిట్ల విద్యుత్ సరఫరా చేశామన్నారు. వ్యవసాయానికి 24 గంటలు విద్యుత్ అందిస్తున్న నేపథ్యంలో సింగరేణి బాధ్యత పెరిగిందన్నారు. 10 మెగావాట్ల సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు సంబంధించిన పనులను ఎస్టీపీపీలో వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు.

ఈ సమీక్షా సమావేశంలో డైరెక్టర్ ఈఅండ్ ఎంఎస్ శంకర్, చీఫ్ కోఆర్డినేటర్ ఎల్ లక్ష్మీనారాయణ, ఈడీ సంజయ్‌కుమార్‌సూర్, చీఫ్ వోఅండ్ఎం జేఎన్ సింగ్, జీఎం ఎస్టీపీపీ బీ రాజేశ్, జీఎం ఎఫ్అండ్ఏ నర్సింగమూర్తి, జీఎం సివిల్ వసంతకుమార్ పాల్గొన్నారు.

విపత్తు నిర్వహణ శిక్షణలో పాల్గొన్న సింగరేణీయులు

ఆంధ్రజ్యోతి, మంచిర్యాల జనవ రి 6 : విపత్తు నిర్వహణపై సింగరేణి ప్రాంతానికి చెందిన స్కౌట్స్‌కు హైదరాబాద్‌లోని దోమలగూడ స్కౌట్స్ ప్రధాన కార్యాలయంలో విపత్తు నిర్వహణపై శిక్షణ శిబిరాన్ని 3వ తేదీ నుంచి 5 వరకు నిర్వహించారు.

శిక్షణ శిబిరంలో సింగరేణి రెస్క్యూ సిబ్బంది వారికి శిక్షణ ఇచ్చారు. సింగరేణి పీఆర్‌ఓబీ మహేశ్, రెస్క్యూ బృందం లీడర్ మోహన్ తదితరులు ఇందులో పాల్గొన్నారు.

ఈ శిబిరంలో తెలంగాణ ప్రాంతంలోని వివిధ జిల్లాలకు చెందిన 69 మంది పాల్గొని శిక్షణ పొందారు. సింగరేణి జిల్లాల నుంచి 39 మంది పాల్గొన్నారు.



శిక్షణలో పాల్గొన్న సింగరేణీయులు

ఇరుగు.. పొరుగు..

'ల్యాంప్‌రూం మజ్దూర్లకు ప్రమోషన్లు ఇవ్వాలి'

కాకతీయఖని, జనవరి 6: ల్యాంప్ రూంలో పనిచేస్తున్న మజ్దూర్ కార్మికులకు పదోన్నతులు కల్పించాలని ఐఎన్‌టీయూసీ బ్రాంచి ఉపాధ్యక్షుడు రత్నం సమ్మిరెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఏరియాలో గనుల ల్యాంప్ రూంలో అనేక సంవత్సరాలుగా జనరల్ మజ్దూర్ కార్మికులు పనిచేస్తున్నారని తెలిపారు.

వారికి పదోన్నతులు కల్పించకుండా యాజమాన్యం వెట్టిచాకరి చేయిస్తోందని ఆరోపించారు. ల్యాంప్ రూంలో అనేక ఖాళీలు ఉన్నాయని వాటిని అందులో పనిచేస్తున్న మజ్దూర్ కార్మికులకు పరీక్షలు నిర్వహించి పదోన్నతి కల్పించాలన్నారు. ఎంతోకాలంగా యాక్టింగ్ చేస్తున్న కార్మికులకు యాజమాన్యం న్యాయం చేయాలన్నారు. ఈ సమావేశంలో కొలిపాక నర్సింగరావు, ధరియాసింగ్, అశోక్, ఐలుమల్లు, ఎల్లయ్య, రాయమల్లు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలను నెరవేర్చాలి

కాకతీయఖని, జనవరి 6: సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికల నేపథ్యంలో సీఎం కేసీఆర్ కార్మికులిచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని సింగరేణి ఉద్యోగుల సంఘం, కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడు కామెర గట్టయ్య డిమాండ్ చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు, గెలిచిన అనంతరం సీఎం కేసీఆర్ విలేకరుల సమావేశం పెట్టి పలు హామీలను వెంటనే నెరవేర్చనున్నట్లు ప్రకటించారని తెలిపారు. ప్రకటించి రెండు నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు వాటిని అమలులోకి తీసుకవచ్చిందిలేదన్నారు.

సింగరేణిలో వారసత్వ ఉద్యోగాలకు సొంతింటి పథకం కోసం రూ. 10లక్షల వ డ్డీలేని రుణం వెంటనే అమలులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు దాసరి జనార్ధన్, బాతాల రాజు, నామాల శ్రీనివాస్, బాబు, లింగయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

బిట్స్

తప్పిన భారీ ప్రమాదం

● గనిలో విడుదలైన కార్బన్ మోనాక్సైడ్

గోదావరిఖని, జనవరి 6: ఆర్‌జీ-1 ఏరియా పరిధిలోని జీడీకే వన్ ఇంక్లైన్‌లో శనివారం రెండవ షిఫ్టులో గ్యాస్ లీకైంది. గనిలోని 43వ లెవల్ నార్త్ వద్ద అకస్మాత్తుగా గ్యాస్ లీక్ కావడంతో ఫ్రీషిఫ్ట కార్మికులు అధికారులకు సమాచారం ఇచ్చారు. వెంటనే అప్రమత్తమైన అధికారులు గనిలో విధులు నిర్వహిస్తున్న 178 కార్మికులను బయటకు పంపించారు. 16సంవత్సరాల క్రితం డీపిల్లరింగ్ చేసిన 1ఏ, 4వ సీమ్ వద్ద నుంచి విషవాయువులు వెలువడుతుండడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. కార్బన్ మోనాక్సైడ్ పీపీఎం 50 దాటితే ప్రమాద స్థాయి కాగా గనిలో 22పీపీఎం కార్బన్ మోనాక్సైడ్ విడుదలైంది. సింగరేణి రెస్క్యూ సిబ్బంది గని వద్దకు చేరుకుని ఆపరేషన్ పనులను ప్రారంభించారు. వెలువడుతున్న విషవాయువులు గని అంతా వ్యాపించాయి.

దీంతో రెస్క్యూ సిబ్బంది విషవాయువులు విడుదల కాకుండా అడ్డుకోడలు కడుతున్నారు. రాత్రి గనిలో కార్బన్ మోనాక్సైడ్ పీపీఎం 12గా నియంత్రించారు. అధికారులు గనిలో నైట్ షిఫ్ట బంద్ ప్రకటించారు. ఆదివారం సెలవు దినం అయినప్పటికీ అత్యవసర పనులను నిలిపివేసి లే ఆఫ్ ప్ర కటించే అవకాశం ఉంది. జీఎం విజయపాల్‌రెడ్డి, ఎస్‌ఓటూ జీఎం త్యాగరాజు పరిస్థితిని సమీక్షిస్తున్నారు. గ్యాస్ లీక్ విష యం ముందుగా పసిగట్టడంతో భారీ ముప్పు తప్పినట్లు అయ్యింది. ఈ ఘటనతో పెద్ద ఎత్తున పోలీసులు గనివద్దకు చేరుకుని మోహరించారు. గ్యాస్ విడుదల పై ఎలాంటి ఆందోళన వద్దని అధికారులు, పోలీసులు కార్మికులకు తెలిపారు.

వార్షిక ఉత్పత్తి లక్ష్యాన్ని అధిగమించిన ఎస్సార్పీ-1గని

» శ్రీరాంపూర్ జీఎం సుభాని

శ్రీరాంపూర్, జనవరి 6: శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్సార్పీ-1గని తన వార్షిక లక్ష్యాన్ని 85 రోజుల ముందుగానే చేరుకుందని శ్రీరాంపూర్ జీఎం సుభాని పేర్కొన్నారు. శనివారం ఆయన ఎస్సార్పీ-1 గనిని సందర్శించి కార్మికులను అభినందించి మాట్లాడారు. గని వార్షిక ఉత్పత్తి లక్ష్యం 1.20 లక్షల టన్నులు కాగా ఈ నెల 5నాటికే 1,20,503టన్నులు సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఏరియాలోని అన్ని భూగర్భ గనుల్లో వార్షిక లక్ష్యాలు అధిగమించే దిశగా పయనిస్తున్నారన్నారు.

ఎస్సార్పీ-1గని గ్రేడియంట్ మైన్ అయినందున కార్మికులు, అధికారులు, సూపర్‌వైజర్లు సమష్టిగా లక్ష్యాన్ని నిర్ధేశించుకుని వార్షిక లక్ష్యాన్ని ఆర్థిక సంవత్సరంలో ఇంకా 85రోజుల ముందుగానే అధిగమించారని, ఈ గని మూడేళ్ళుగా లక్ష్యాలు అధిగమిస్తున్నదని పేర్కొన్నారు.

కార్యక్రమంలో ఎస్‌ఓటు జీఎం సత్యానారాయణ, ఎస్సార్పీ గ్రూపు గనుల ఏజెంట్ విజయభాస్కర్‌రెడ్డి, డీజీఎం పర్సనల్ చిత్తరంజన్‌కుమార్, టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, గని మేనేజర్ వెంకటరమణ పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..


సమావేశంలో మాట్లాడుతున్న అమృత్‌రావ్

ముస్కాన్-4 ప్రారంభం

» సీడబ్ల్యూసీ చైర్మన్

ఆదిలాబాద్ టౌన్, జనవరి 6: ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా వివిధ ఫ్యాక్టరీలు, కర్మాగారాలు, ఇటుక బట్టీలు, హోటళ్లు, బేకరిలు, వంటి రంగాల్లో పని చేస్తున్న బాల కార్మికులను గుర్తించి బడిలో వేసేందుకు ముస్కాన్-4ను ప్రారంభించినట్లు సీడబ్ల్యూసీ చైర్మన్ అమృత్‌రావ్ తెలిపారు.శనివారం సీడబ్ల్యూసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బడి బయట ఉన్న బాల కార్మికులను గుర్తించేందుకు ఈనెల 1నుంచి అన్ని విధాలుగా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. రిజిస్ట్రేషన్ లేని ఎన్జీవోలను గుర్తిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం ఈనెల 1 నుంచి 8వ తేదీ వరకు, 9నుంచి 16వ తేదీ వరకు ఇండస్ట్రీలు, పరిశ్రమలు, కార్ఖానాలు, ఇటుకబట్టి వంటి ప్రాంతాలలో గుర్తింపు కార్యక్రమం ఉంటుందన్నారు. అదే విధంగా 17నుంచి 23 వరకు ప్రత్యేకంగా ఇటుక బట్టీలు, బేకరీలలో పని చేసే బాల కార్మికులపై దృష్టి సారిస్తామని తెలిపారు. అంతేకాకుండా 24నుంచి 31వ తేదీ వరకు చెకింగ్ డ్రాపౌట్స్‌లలో హెల్త్ డిపార్ట్‌మెంట్, ఎడ్యూకేషన్, రెవెన్యూ, స్పోర్ట్స్, ఎన్జీవోస్, చైల్డ్‌లైన్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఇందులో సీడబ్ల్యుసీ మెంబర్ సభ్యులు మీర్జాయాకుబ్‌బేగ్, డీపీఓ రాజు, ఖాజామీయ, మమత, ఖయ్యూం, డీసీపీవో రాజేంద్రప్రసాద్, అడ్వకేట్ రమేష్, ఉట్నూర్ సబ్ డివిజన్ ఏఎస్సై అశోక్, ఏఎస్సై కె.ఉజ్వల, షీ టీం సభ్యులు, తదితరులున్నారు.

'యువత వర్క్‌షాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి'

ఆదిలాబాద్‌టౌన్, జనవరి 6: ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని యువతీ, యువకులకు వివిధ అంశాలు, పోటీ పరీక్షలపై నిర్వహించే ఒకరోజు వర్క్‌షాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని సినీ నిర్మాత, హోమియోపతి వైద్యుడు డా.రవికిరణ్ యాదవ్ అన్నారు. ఈ మేరకు శనివారం స్థానిక యాదవ సంఘ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, వెనుకబడిన తరగతుల వారికి ఒక్కొక్క అంశంపై ప్రొఫెసర్ల ద్వారా లైఫ్ స్కిల్‌పై, ఎకనామిక్స్, రాజనీతి శాస్త్రం, రాజకీయం, పోటీ పరీక్షల్లో రాణించే పలు అంశాలపై వర్క్‌షాప్ ఉంటుందన్నారు. ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు మావలలోని తిరుమల క్లాసిక్ గార్డెన్‌లో ఈ వర్క్‌షాప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనికి ఉస్మానియా వర్సిటీకి చెందిన ప్రొ.సింహాద్రి, అసిస్టెంట్ ప్రొ.ఎల్లయ్య, పుల్లారావ్, రాము, నీరంజన్‌లు ఉద్యోగ అవకాశాలను పొందే, తదితర అంశాలపై మండలాల వారిగా వర్క్‌షాప్ నిర్వహిస్తారని ఆయన పేర్కొన్నారు.

ఎత్తిపోస్తే.. ఎంత బాగుంటుంది!

» ఆదిలాబాద్ జిల్లాలో 12 పథకాలకు.. పనిచేస్తుంది ఒక్కటే


» 2 లక్షల 5వేల హెక్టార్లకు నీరందుతుంది.. 47వేల హెక్టార్లకు మాత్రమే

ఆదిలాబాద్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయమే ప్రధానమైన ఆదిలాబాద్ జిల్లాలో సాగునీటి వసతి అంతంత మాత్రంగానే కనిపిస్తోంది. సారవంతమైన నల్లరేగడి నేలలు ఉన్నా వర్షాధార పంటలనే అధికంగా సాగుచేయాల్సి వస్తుంది. నీళ్లు, నిధుల కోసమే ఆవిర్భవించిన ప్రత్యేక రాష్ట్రంలోనైనా జిల్లా సాగునీటి రంగం పరిస్థితి మారడంలేదంటున్నారు. ఒకటి రెండు చిన్ననీటి ప్రాజెక్టులు ఉన్నప్పటికీ ఆశించిన స్థాయిలో సాగునీరు అందండంలేదు. జిల్లావ్యాప్తంగా 2లక్షల 5వేల హెక్టార్ల సాగుభూమి అందుబాటులో ఉండగా ఒక లక్షా 98 వేల హెక్టార్లు సాగవుతుంది. ఇందులో కేవలం 47 వేల హెక్టార్లకు మాత్రమే సాగునీటి వసతి ఉంది. మిగితా లక్షా 58 వేల హెక్టార్లలో వర్షాధారంపైననే ఆధారపడి సాగుచేయాల్సి వస్తుంది. సాగుకు యోగ్యమైన మొత్తం భూమిలో 20శాతం మేరకు రెండు పంటలు పండుతుండగా, 80శాతం భూమిలో వర్షాధార పంటలే పండుతున్నాయి. నీటి లభ్యత ఉన్నా ప్రాంతాల్లో బీడు భూములకు సాగునీరు అందించి సస్యశ్యామలం చేయాలన్నా సదుద్దేశంతో ప్రభుత్వం ఎత్తిపోతల పథకాలను నిర్మించింది. అవి యేళ్ల తరబడి నిరుపయోగంగానే కనిపిస్తున్నాయి. జిల్లా సాధారణ వర్షపాతం 1156 మిల్లీమీటర్లు కాగా ఈసారి లోటు వర్షపాతమే నమోదైంది. దీంతో అందుబాటులో ఉన్న సాగునీటిని చూస్తూ అన్నదాతలు సాగునీటి పథకాలు ఎత్తిపోస్తే.. ఎంతబాగుంటుందని అభిప్రాయపడుతున్నారు.

● అందుబాటులో నీళ్లున్నా అక్కరకు రాని పథకాలు

కోట్లు వెచ్చించి ఎత్తిపోతల పథకాలను నిర్మించినా అలంకార ప్రాయంగానే మారిపోయాయి. అందుబాటులో సాగునీరున్నా పథకాలు అక్కరకు రాకుండా పోతున్నాయి. జిల్లా సరిహద్దుల్లో ప్రవహిస్తున్నా పెన్‌గంగా నది, కడెం నదులలో పుష్కలంగా నీళ్లున్నా ఎత్తిపోసే పరిస్థితి లేక సాగునీరు వృధాగా దిగువకు వెళ్లిపోతుంది. జిల్లాలో మొత్తం 12 ఎత్తిపోతల పథకాలు ఉండగా ఒకటి మాత్రమే అడపాదడపాగా పనిచేస్తుంది. తాంసి మండలంలో అర్లి(టి),తలమడుగు మండలం కప్పర్‌దేవి, నేరడిగొండ మండలం వెంకటాపూర్, బుద్ధికొండ, జైనథ్ మండలం సాంగ్వి, బేల మండలంలో కంగర్‌పూర్, మంగురూల్, ఆదిలాబాద్ మండలంలో చించుఘట్, బజార్ హత్నూర్ మండలంలో దేగాం, బోథ్ మండలంలో పొచ్చర, కుచులాపూర్ పథకాలు యేళ్లతరుబడి పనిచేయడంలేదు. సోనాల ఎత్తి పోతల పథకం మాత్రం అంతంత మాత్రంగానే పని చేస్తుంది. కొన్ని పథకాలు లీకేజీలతో మూలన పడగా మరికొన్నింటికి విద్యుత్ సౌకర్యం లేక నిరుపయోగంగా మారాయి.ఇటీవల అధికారులు జిల్లాలోని పథకాల మరమ్మత్తుల కోసం రూ.5 కోట్ల 17లక్షల నిధుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపగా పూర్తిస్థాయిలో నిధులు మంజూరు కావడంలేదు.

'ఆంధ్రజ్యోతి' ఫోకస్


ఆదిలాబాద్ జిల్లా బజార్‌హత్నూర్ మండలంలోని దేగాం ఎత్తిపోతల పథకం

● నిర్వహణ లోపమే అసలు సమస్య

మొదటి నుంచి ఎత్తిపోతల పథకాలను నిర్వహణ సమస్య వెంబడిస్తూనే ఉంది. ఎన్ని కోట్లు ఖర్చు చేసి మరమ్మత్తులు చేపట్టినా మూడునాళ్లముచ్చటగానే మారిపోతుంది.గత పదేళ్ల క్రితం పథకాల నిర్వహణ బాధ్యతతను అధికారులే చేపట్టేవారు. వాటికయ్యే మరమ్మత్తు ఖర్చులను సైతం ప్రభుత్వమే భరించేది. కాని గత కొంతకాలంగా నిర్వహణ బాధ్యతను రైతులకు అప్పజెప్పడంతోనే అసలు సమస్య మొదలైంది. రైతులకు అవగాహన లేకపోవడం, మరమ్మత్తులకయ్యే డబ్బులు చేతిలో లేకపోవడంతో అప్పటి నుంచి పథకాలు మరుగునపడిపోతున్నాయి. నిర్వహణ బాధ్యత ను ఎవరూ పట్టించుకోకపోవడంతో కొన్నిచోట్ల విద్యుత్ మోటర్లు, ట్రాన్స్‌ఫార్మర్‌లను అపహరించుకపోయారు. అలాగే పైపులైన్‌లు సైతం ధ్వంసమైపోయి కనిపించకుండాపోయాయి.రైతులు, అధికారులకు పట్టింపు కరువవడంతో సాగునీటి పథకాలన్ని వృధాగా మారాయి. ఇకనైనా జిల్లా నేతలు అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టిని సారిస్తే అదనంగా వేల హెక్టార్లకు సాగునీరు అందనుంది.

● కోట్లు ఖర్చు చేసినా గుంటభూమి తడవడంలేదు

- సిడాం దత్తు, సర్పంచ్, సాంగ్వి(కె), జైనథ్ మండలం



ప్రభుత్వం సాగునీటి పథకాలపై కోట్ల నిధులు ఖర్చు చేస్తున్నా గుంటభూమి కూడా తడువడం లేదు. సాంగ్వి(కె) గ్రామంలో రూ.7 కోట్ల వ్యయంతో పెన్‌గంగా నదిపై నిర్మిస్తున్న ఎత్తిపోతల పథకం పని చేయకపోవడంతో నిరుపయోగంగానే మారింది. సంబంధిత అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడంలేదు. యేళ్ల తరబడి పథకం పనులు కొనసాగుతుండడంతో రైతులకు ఎదురుచూపులు తప్పడంలేదు.

● అధికారుల నిర్లక్ష్యంతోనే మరుగునపడ్డాయి

- బద్దం రాజారెడ్డి, రైతు, పొచ్చెర, బోథ్ మండలం



సంబంధిత అధికారుల నిర్లక్ష్యం వల్లనే స్థానిక ఎత్తిపోతల పథకం మరుగున పడిపోయింది. ఎత్తిపోతలకు సంబంధించిన ట్రాన్స్‌ఫార్మర్‌ను దొంగలెత్తుకుపోవడంతో అప్పటి నుంచి కొత్త ట్రాన్స్‌ఫార్మర్ బిగించ లేదు. దీంతో పథకం పనులు మరుగునపడిపోయాయి. సుమారుగా 200 ఎకరాలకు సాగు నీరందించాల్సిన ఈ పథకం సంబంధిత అధికారుల నిర్లక్ష్యం వల్లనే సాగు నీరు అందడంలేదు.

గిరిజన తండాలకు మహర్దశ!

» సీఎం కేసీఆర్ హామీతో గిరిజనుల్లో ఉత్సాహం » జనాభా ప్రాతిపదికన పంచాయతీల ఏర్పాటు » హర్షం వ్యక్తం చేస్తున్న గిరిజనులు

సారంగాపూర్, జనవరి 6: గిరిజనుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం తండాలను గ్రామపంచాయతీలుగా మార్చే దిశగా అడుగులు వేస్తోంది. ఎన్నికల మేనిఫెస్టోలో చేసిన విధంగా గిరిజనులు నివాసముంటునన తండాల్లో సకల సౌకర్యాలు కల్పించేందుకు నిర్ణయించుకుంది. గ్రామాలకు దూరంగా ఉండి అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండి 500ల జనాభా కలిగి ఉన్నవాటిని గ్రామ పంచాయతీలుగా మార్చే దిశలో కార్యాచరణ రూపొందుతుంది. గతంలో గ్రామ పంచాయతీలుగా మార్పు చేసేందుకు అవకాశం ఉన్న తండాలకు సంబంధించి ప్రభుత్వానికి అధికారులు పంపిన నివేదికల వివరాలను పరిశీలించి కొత్త పంచాయతీలుగా చేసేందుకు ప్రతిపాదనలు మరోసారి అధికారులకు బాధ్యతలు అప్పగించింది. దీంతో జిల్లా పంచాయతీ అధికారులు తండాల వివరాలను అక్కడి పరిస్థితులను పరిశీలించేందుకు కార్యచరణ రూపొందించారు. గతంలో సీఎం చంద్రశేఖర్ రావు తండాలను గ్రామపంచాయితీలుగా మారుస్తానని హామీ ఇవ్వడంతో గిరిజనుల్లో ఉత్సాహం నెలకొంది. దీంతో గిరిజన తండాలను పంచాయతీలుగా ఏర్పాటు చేసేందుకు టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అధికారులతో సర్వేలు నిర్వహించింది. నిర్మల్ జిల్లాలో సారంగపూర్ మండలంలో 36 గిరిజన తండాలు ఉన్నాయి. తండాలను కొత్త పంచాయతీలుగా చేసేందుకు మండల అధికారులు గతంలో ప్రభుత్వానికి నివేదికలు పంపారు. వాటిలో సమగ్రత లోపించడంతో ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా పూర్తిసమాచారంతో తిరిగి మరోసారి నివేదికలను పంపించాలని ఆదేశించింది. దీంతో తండాల వివరాలు పరిస్థితులను మండల అధికారులు రూపొందించారు.

● జీపీలు 500 జనాభా దాటిన తండాలు

ప్రస్తుతం ఇతర గ్రామపంచాయతీల పరిధిలో ఉండె 500 జనాభా దాటిన తండాలన్నింటిని కొత్త పంచాయతీలుగా మార్చనున్నారు. ఆదేవిధంగా గ్రామపంచాయతీకి 5కిలోమీటర్ల దూరంలో ఉన్న తండాలను 500 జనాభా కంటే తక్కువ ఉన్న శివారులోని మరోతండా జనాభాను కలిపి ఒక తండాగా గుర్తించి గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయనున్నారు. ఆయా తండాల్లో విద్య, వైద్య రోడ్లు విద్యుత్ లాంటి సదుపాయాలను గుర్తించాలని గిరిజనులకు వచ్చే ఆదాయాన్ని పండించే పంటల వివరాలను అధికారులు ప్రభుత్వానికి నివేదిక అందజేయనున్నారు. పంచాయితీల పరిధిలోని తండాలు నేటికి అభివృద్ధికి నోచుకోవడంలేదు రిజర్వేషన్ ప్రకారం గిరిజనులు సర్పంచ్ అయినప్పటికీ తండాల్లో అభివృద్ధి కనిపించడంలేదు. నేటికి పలు తండాలకు రోడ్లు, నీటి సౌకర్యం విద్యుత్ మౌళిక వసతుల కల్పనకు నోచుకోలేక గిరిజనులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. గ్రామపంచాయతీలకు కేటాయించిన నిధులు గ్రామ పంచాయతీ కేంద్రానికి ప్రాధాన్యత కల్పించడంతో తండాలు అభివృద్ధి ఆమడ దూరంలో ఉన్నాయి. తండాలు గ్రామ పంచాయతీలుగా అవతరించిన తర్వాత సులభంగా అభివృద్ధి జరుగుతుందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. తండాలకు వచ్చే నిధులు గిరిజనుల అభివృద్ధికి ఉపయోగించనున్నారు.



● జీపీల ఏర్పాటుతో అభివృద్ధి : రాథోడ్ రాజు, తండా వాసి

గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేస్తే అభివృద్ధి చెందే అవకాశముంది. గ్రామాలకు ధూరంగా ఆడవుల్లో అనేక సమస్యలతో ప్రత్యేక గ్రామ పంచాయితీల ఏర్పాటుతో సమస్యలు పరిష్కారం కానున్నాయి. అంతేకాకుండా తండాలను గ్రామ పంచాయతీలు గా మారడం వల్ల స్థానిక గిరిజనులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

● అందుబాటులో అధికారులు : జాదవ్ నరేష్, తండావాసి

తండాలు గ్రామ పంచాయతీలుగా మారడంతో సంబంధత అధికారులు అందుబాటులో ఉండడం వల్ల ప్రజలకు సంబంధించిన సమస్యలు వెంటనే పరిష్కారమవుతాయి. తండాలకు అధికారులు ప్రతినిత్యం రావడంతో మురికి కాలువలతో పాటు రోడ్లను వెనువెంటనే శుభ్రం చేయిస్తారు. తాగు నీటి ఎద్దడి కూడా లేకుండా ఉంటుంది.





మోటార్ సైకిల్ సూపర్‌మెన్!

సర్కస్ ఫీట్లను నేల మీద చేసే వారిని చూస్తున్నా.. అమ్మో అనిపిస్తుంది! అవే సర్కస్ ఫీట్లను 20 నుంచి 40 అడుగుల ఎత్తులో ఆకాశంలో బైక్‌తో చేస్తే! ఏమాత్రం అదుపు తప్పినా ప్రాణాలు ఆకాశంలో కలసిపోతాయి.

బోల్డ్‌డాగ్స్ ఎఫ్ఎంఎక్స్.. బ్రిటిష్ ఫ్రీస్టైల్ మోటో క్రాస్ స్టంట్ టీమ్ ఇది. వీరంతా ఎన్నో సంవత్సరాల నుంచి బైక్‌లతో రకరకాల సాహసాలు చేస్తూ ప్రేక్షకులకు వినోదం పంచుతున్నారు.. ఒకదాని తరువాత మరొకటిగా ప్రపంచ రికార్డులను బద్దలు కొడుతున్నారు.

ఇటీవల బ్రిటన్‌లోని సీబీబీసీ ఛానెల్లో అఫీషియల్లీ అమేజింగ్ అనే టీవీ షో ప్రసారమైంది. ఆ షో కోసం నిర్వహించిన ఫ్రీస్టైల్ బైక్ రైడర్ పోటీల్లో బ్రిటన్ నుంచి అనేక జట్లు పాల్గొన్నాయి. బోల్డ్‌డాగ్స్ టీమ్ కూడా పాల్గొని విజేతగా నిలిచింది. బైక్‌లతో ఆ జట్టు గాల్లో ఎగురుతూ చేసిన విన్యాసాలతో ప్రేక్షకుల రోమాలు నిక్కబొడుచుకున్నాయి. బైక్‌తో కలిసి గాల్లో బంతిలా గింగిరాలు కొడుతున్న స్టంట్‌మాన్‌లను చూసి ప్రేక్షకులు విస్తుపోయారు. కొన్ని క్షణాలపాటు బైక్‌హ్యాండిల్‌ను వదలి రెండుచేతులతో సీటును పట్టుకోని గాల్లో వేలాడటం, మళ్లీ హ్యాండిల్‌ను పట్టుకోవటం, 40 అడుగుల ఎత్తులో ఆకాశంలో దూసుకెళుతున్న బైక్‌మీద పాదాలతో నిలబడటం, బైక్‌ను పూర్తిగా వదిలి గాల్లో ఎగిరి మళ్లీ పట్టుకోవటం, బైక్‌తో సహా గాల్లో సున్నా ఆకారంలో గుండ్రంగా తిరగటం, జట్టు మొత్తం వరుసగా ఒకరి తరువాత మరొకరు గాల్లోకి ఎగురుతూ విన్యాసాలు చేయటం లాంటి రకరకాల సాహసాలకు కొదవే లేదు.




అయితే ఈ సాహసాలు చేయటంలో అంతులేని రిస్క్ దాగి ఉంది. అయినా అవేవి పట్టనట్టు బ్రిటన్‌కు చెందిన బోల్డ్‌డాగ్స్ ఎఫ్ఎంఎక్స్ టీమ్‌సభ్యులు అలా అలా...గాల్లో తేలిపోయారు. ఏమాత్రం అదుపు తప్పినా ప్రాణాలు గాల్లో దీపాలే. అయితే వీరంతా సుశిక్షితులు. ఈ కళలో బాగా తర్ఫీదు పొందారు. కాబట్టి ఎలాంటి ఇబ్బంది లేకుండా సాహసాలు చేస్తుంటారు. అయినా కొన్నిసార్లు చేతులు, కాళ్లు విరిగాయి. అయినా వారు దీన్ని మానలేదు. సాహసమే జీవితం అంటున్నారు.

నోరు తిరుగుతోందా?



FUZZY WUZZY WAS A BEAR
FUZZY WUZZY HAD NO HAIR
SO, FUZZY WUZZY
WASN'T REALLY FUZZY,
WAS HE?

బొమ్మ గీయండి



పజిల్ పూరించండి

		9	
	7	2	
5	7	6	
4	6	?	8

జంబ్లింగ్ వర్డ్స్

1. TASTSU ....
2. TSOIERS ....
3. TIACVE ....
4. SOHTLRY ....
5. PORRET ....

ఆణిముత్యం

ఇవ్వడం నేర్చుకో, తీసుకోవడం కాదు. సేవ అలవరచుకో, పెత్తనం కాదు.

దారి కనుక్కోండి



జనరల్ నాలెడ్జ్

అద్వైత సిద్ధాంత కర్త ఎవరు?

పద్యం

విద్యలేనివాడు విద్యాధికుల చెంత
నుండినంత పండితుండు కాడు
కొలని హంసలకడం గొక్కెర యున్నట్లు
విశ్వదాభిరామ వినురవేమ.

భావం: కొలనులో హంసల నడుమ కొంగ ఉన్నా, దాని జాతి భేదం గుర్తింపబడినట్లే, విద్యావంతుల మధ్య అవివేకి ఉన్నా వానికి వివేకం కలుగదు.

పొడుపు కథ

అడవిలో పుట్టింది
అడవిలో పెరిగింది
వంటినిండా గాయాలు
కడుపునిండా రాగాలు

పదాలు కనుక్కోండి

sun
boat
heart
snail
puppy
carrot

l	c	b	s	u	n
h	a	o	m	l	y
e	r	a	u	i	p
a	r	t	i	a	p
r	o	l	j	n	u
t	t	i	t	s	p

జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్
1. STATUS
2. STORIES
3. ACTIVE
4. SHORTLY
5. REPORT

జనరల్ నాలెడ్జ్ : శంకరాచార్యులు
పొడుపు కథ : పిల్లనగ్రోవి
పజిల్ పూరించండి : 0
(టాప్ నుంచి 9 x 8 =72, 72 x 8 = 576, 576 x 8 = 4608)

తేట తెలుగు

దోషము = పొరపాటు
మాసము = నెల
భంగము = ఆటంకం



వ్యవసాయంపై ఎగ్జిబిట్‌లు తయారు చేసిన విద్యార్థులు

మెట్రో రైల్ విధానం నమూనా చూపుతున్న చైతన్య పాఠశాల విద్యార్థులు

సాగుపై విద్యార్థుల అవగాహనకు

సైన్స్ ఎగ్జిబిషన్

మంచిర్యాల అర్బన్, జనవరి 6 : పంటల సాగు విధానంపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు మంచిర్యాల డిగ్రీ కళాశాల ఆవరణలో సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నారు. ఈ ఎగ్జిబిషన్ ద్వారా విద్యార్థులకు రైతులు అవలంబిస్తున్న వ్యవసాయ అనుభవాలను తెలుసుకునేందుకు వీలు కలుగనుందని జిల్లా వ్యవసాయ అధికారి వీరయ్య తెలిపారు. నేషనల్ కౌన్సిల్ ఫర్ సైన్స్ ఆండ్ టెక్నాలజీ కమ్యునికేషన్ సొసైటీ ఫర్ అర్బన్, రూరల్ ఎనలైజ్‌మెంట్ అనే స్వచ్ఛంద సంస్థతో కలిసి మూడు రోజుల పాటు చేపట్టే సైన్స్ ఎగ్జిబిషన్‌ను ఆయన ప్రారంభించారు. ఈ ఎగ్జిబిషన్ ఆదివారం వరకు కొనసాగుతుందని, ఉత్తమ ప్రదర్శనలు ఇచ్చిన విద్యార్దులకు బహుమతులు అందజేస్తామని తెలిపారు. పంటలకు అవసరమైన సాగు నీరు, విద్యుత్, సేంద్రియ సాగుకు అవసరమైన సలహాలు, సూచనలు ఒకరినొకరు పంచుకునేందుకు ఉపయోగపడేలా ఎగ్జిబిషన్‌కు పట్టణంలోని 20 పాఠశాలల విద్యార్దులు హాజరై పలు రకాల నమూనాలు ప్రదర్శించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు జాడి బాపు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ నారాయణ రెడ్డి, మహిళా కళాశాల ప్రిన్సిపల్ రచన, ఎంఈఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.